తీన్మార్
తెలుగు దినపత్రిక

# చొరబడుతున్న డ్రాగన్

చైనా బుద్ధి ఎప్పుడూ వంకరే. ఎదురుపడినప్పుడు ముసిముసి నవ్వులు, మెచ్చుకోలు ప్రకటనలు, అలా వెళ్లగానే భారత్‌పై విషంకక్కడం చైనా నైజం. భారత్‌తో సాధారణ సంబంధాల కోసం తమ ప్రభుత్వం ఎదురు చూస్తోందని చైనా విదేశాంగ మంత్రిగా ఇటీవల ప్రమా ణం చేసిన క్విన్‌గాంగ్ అన్నారు. అంతకుముందు ఈ పదవిని నిర్వహించిన వాంగ్ యీ కూడా ఇదే మాట ఎన్నో సార్లు అన్నారు. వారు విధి నిర్వహణలో భాగంగా ఆ మాట అంటూ ఉంటారు. అసలు నిర్ణయాధికారం దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ చేతిలో ఉందనే విషయం అందరికీ తెలుసు. లడఖ్ తూర్పు ప్రాంతంలో గాల్వాన్ లోయలోకి చైనా సైనికులు చొచ్చుకుని వచ్చినప్పుడు మన సైనికులు తలబొప్పికట్టే రీతిలో గట్టి సమాధానమి చ్చారు. ఇరుదేశాల మధ్య జరిగిన ఘర్షణలో మన సైనికులు 20 మంది మరణించారు. వారిలో నల్గొండ జిల్లాకు చెందిన మేజర్ సంతోష్‌బాబు కూడాఉన్నారు. ఆ ఘర్షణలో చైనా వైపు భారీగా ప్రాణనష్టం జరిగింది. అయితే, అదేమీ లేదంటూ బుకాయిస్తూ వచ్చిన చైనా చివరికి చావుకబురు చల్లగా చెప్పినట్టు తమవైపు కూడా సైనికుల నష్టం జరిగిందని అంగీకరించింది. ఇది జరిగిన తర్వాత ఇరుదేశాల సైనిక కమాండర్ల స్థాయిలోనూ, ఉన్నత దౌత్యాధికారుల స్థాయిలో సమావేశాలు జరిగా యి. యథాతథ స్థితి కొనసాగించాలని నిర్ణయించారు. అయితే, ఆ నిర్ణయాన్ని చైనా మూణ్ణాళ్ళ ముచ్చటగా తుంగలోకి తొక్కింది. తూర్పు లడ ఖ్ ప్రాంతంలో మన దేశానికి చెందిన పెట్రోలింగ్ పాయింట్లు మొత్తం 65 ఉండగా, వాటిలో 26 పాయింట్లను చైనా తన ఖాతాలో వేసుకుంది. ఈ పెట్రోలింగ్ పాయింట్లు కారాకోరం నుంచి చూమూరు వరకూ ఉన్నాయి. సరిహద్దులలో భారత దళాలు ఈ ప్రాంతంలో గస్తీ కాస్తుంటాయి. అంటే మన అధీనంలోనివే. అయితే. వీటిని కోల్పోవడం గురిం చి అడిగితే కాలక్రమంలో పెట్రోలింగ్ పాయింట్లు తగ్గు తాయంటూ వితండవాదం మొదలు పెట్టింది. ఈ 26 పాయింట్ల ప్రాదేశిక సరిహద్దు ప్రాంతంపై హక్కును భారత్ కోల్పోయిందన్న విషయాన్ని ఇటీవల ఢిల్లీ%ు%లో జరిగిన అత్యున్నత పోలీసు అధికారుల సమావేశంలో లడఖ్ పోలీసు అధికారులు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. అయితే, ఈ నివేదికకు ఆధారం లేదంటూ రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు తోసిపుచ్చారు. వాస్తవాధీన రేఖ వద్ద మన భూ భాగమేదీ అన్యాక్రాంతం కాలేదని రక్షణ శాఖ వర్గాలు స్పష్టం చేశాయి. ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్ షా, భద్రతా వ్యవ హారాల సలహాదారు అజిత్ దోవల్ వంటి అతిరథులు హాజరైన సమావేశంలో లడఖ్ పోలీసులు అబద్ధపు నివేదికను సమర్పిస్తారా? ఇది కేవలం రక్షణ శాఖ బుకా యింపు మాత్రమేనని అనుకోవల్సి వస్తోంది. రక్షణ శాఖ అధికారులు గతంలో కూడా ఇదే మాదిరిగా మన భూ భాగం అన్యాక్రాంతం కాలేదంటూ బుకాయిం చారు. ఆశ్చర్యమైన విషయమేమంటే, గతంలో ఆక్రమించిన 90వేల చదరపు మైళ్ళ భూభాగం ఇంకా చైనా అధీనం లోనే ఉందని సమాచార హక్కుచట్టం కింద ఒకరు అడిగి న ప్రశ్నకు ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చింది. ఆ భూభాగం తిరిగి మన ఆధీనంలోకి రాలేదు సరికదా, కొత్తగా, పెట్రోలింగ్ పాయింట్లు కోల్పోవడం భారత్‌లోకి చైనా చొరబడేందుకు చేస్తున్న యత్నాలకు అద్దం పడు తోంది. గాల్వాన్ ఘర్షణ సమయంలో కూడా కొంత ప్రాంతాన్ని ఆక్రమించింది. అయితే, తమ వైపు సరిహద్దు ల్లో రోడ్లు, వంతెన నిర్మాణ పనులవల్ల కొంత మేర భారత భూభాగంలోకి వచ్చినట్టుగా కనిపించి ఉండవచ్చుని చైనా సరిహద్దు అధికారులు వివరణ ఇచ్చారు. అంటే, అది చొరబాటు అని అంగీకరిస్తూనే, తాత్కాలికమేనని చెప్పడం చైనా నంగనాచితనానికి నిదర్శనం. అయితే, సరిహద్దులలో మన వైపు అంగుళం అంగుళం చొప్పున సలామీ స్లైసింగ్ పేరిట చైనా దళాలు చొచ్చుకుని రావడం వల్లనే%ు% ఈ పెట్రోలింగ్ పాయింట్లు తగ్గిపోయాయన్న వాదం సరైనదే కావచ్చు. ఒక్కొక్క అంగుళం చొప్పున భారత భూభాగంలోకి చొచ్చుకుని రావడం చైనా వ్యూహంగా కనిపిస్తోంది. ఈ తరుణంలో మన భద్రతా దళాలు మరింత మెలుకవతో, చైనా కదలికలను గమ నిస్తూ ఉండాల్సిన అవసరం ఉంది. అమెరికా లో తుపాకీ చేతిలో ఉ ంటే ఎవరు ఏ సమయంలో కాల్పు లు జరుపుతారో తెలియదు. అక్కడ భద్రతాసిబ్బంది గస్తీ తిరుగుతున్నా సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేదు. తుపాకీ లైసెన్స్‌ని సంపాదించడం ఎంతో తేలిక. అది చేతి లో ఉంటే ఆత్మహత్యలు చేసుకుంటారు కొందరు. ఎదుటి వారిపై కాల్పులు జరుపుతారు మరి కొందరు. ఏడాదికి 40,600 మంది ఈ తుపాకీ సంస్కృతికి మరణిస్తున్నట్టు సర్వేలో తేలింది. అమెరికాలో స్వేచ్ఛ ఎంత ఉందో ప్రజల ప్రాణాలకు అంతకు ఎన్నో రెట్లు రిస్క్ ఉంది. అమెరికాలో తుపాకుల సంఖ్య అక్కడ జనాభాతో పోటీ పడుతోందన్న వ్యాఖ్యల్లో అసత్యం లేదు. వ్యంగ్యం అంతకన్నా కాదు. తుపాకీ లైసెన్సులు సంపాదించడం అక్కడ ఎంతో సులభం. పెద్ద వారి వద్దనే కాదు. పిల్లల వద్ద తుపాకులు ఉండటం అక్కడ నేరం కాదు. అందుకే, అమెరికాలోని పాఠశాల్లో, కాలేజీల్లో కాల్పుల మోతలు ఈ మధ్య ఎక్కు వ అవుతున్నాయి. ప్రతి వంద మందికీ 121 తుపాకులు న్నట్టు సర్వేలో తేలింది. యెమన్‌లో ప్రతి వంద మంది లో 52 మందికి గన్‌లు ఉన్నాయి. అమెరికా తర్వాతి స్థానంలో యెమన్ ఉంది. అంతర్జాతీయంగా ఇంకా పెక్కు నగరాలు, ప్రాంతాల్లో తుపాకీ సంస్కృతి రాజ్యమే లుతోంది. ప్రపంచంలో తమది అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకునే అమెరికాలో ఈ విష సంస్కృతి ఒక్క రోజులో కాదు. అనేక సంవత్సరాల నుంచి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ఇతర దేశాల నుంచి వచ్చిన వారిపై ఓ కన్నేసి ఉ ంచుతారు. అందులో భారతీయులం టే వారికి ఆప్యాయంతో పాటు ద్వేషం కూడాఉంది. దేశంలోని ఉద్యోగాలన్నీ విదేశీయులు ముఖ్యంగా చైనీయులు, భారతీయులు కొల్లగొట్టుకుని పోతున్నారన్న దుగ్ధ కూడా ఉంది. పాలకులను బట్టి ఇది మరింత ఎక్కువ అవుతూ ఉంటుంది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు అక్కడి ఎన్నారైల ఓట్ల కోసం మన ప్రధాని నరేంద్ర మోడీని పొగిడేవారు. ఆయన హయాంలో భారతీయు లపై అనేక దాడులు జరిగాయి. ముఖ్యంగా, గ్యాస్ స్టేషన్ల లో, రెస్టారెంట్లలో పని చేసే వారిపై ఎక్కువగా కాల్పులు జరిగాయి. ఆయన మోడీతో ముసిముసి నవ్వులతో మాట్లాడుతుండగానే, ఆ వైపు భారతీయుల ప్రాణాలు కాల్పుల మోతలో గాలిలో కలిసి పోతూ ఉ ండేవి. బిడెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ సంస్కృతి మరింత పెరిగింది. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో తమ దేశంలో స్థిరపడిన భారతీయులను నియమిస్తున్నామం టూనే చదువు కోసం వెళ్ళిన వారినీ, చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకుంటున్న వారినీ తుపాకీ కాల్పులకు బలి చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం లేదు.

## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా దండెం రాంరెడ్డి

# నామినేషన్ తో కార్యకర్తల్లో పెరిగిన ఊపు

**– యాచారం మండలం లోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం**





ఇబ్రహీంపట్నం, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలం, మేడిపల్లి గ్రామంలో యాచారం, మాల్, తాడిపర్తి, మేడిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి దండెం రాంరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. కాబట్టి మన గ్రామాల నుండి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషి చేసి గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ దండెం రాంరెడ్డి కి సంపూర్ణ మద్దతును తెలిపారు. నియోజకవర్గ ప్రజలతో పాటు మేమంతా రామన్న వెంటే అని రామన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని ఆ గెలుపును కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఏర్పుల శేకర్ యాదవ్, సోమయ్య యాదవ్, కుమార్, యువజన నాయకులు బైకాని శ్రీకాంత్ యాదవ్, దార అంజయ్య, దార దశరథ, పెరుమండ్ల శివ, చిలుకల బుగ్గ రాములు, జెనిగల శ్రీశైలం, చిలుకల కృష్ణయ్య, తెలగమల్ల ఎట్టయ్య, వరికుప్పల వెంకటేష్, ఎనుక శంకర్, అందేకర్ రఘువీర్, కొండాపూర్ వెంకటేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండలం సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సౌండ్ శ్రీను, సురకంటి రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరామ్, మంచాల మండలం డిఆర్ఆర్ యువసేన ప్రెసిడెంట్ తాండ్ర నర్సింహ,వార్డు మెంబర్ కాంటేకర్ రాహుల్, సేవాదళ్ చైర్మన్ రాంబాబు, సాయి, శ్రీనాథ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి వలసల వెల్లువ

**– కాంగ్రెస్ సహా వివిధ పార్టీల నాయకులు చేరికలు**

**– డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**





రాజాపేట, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల విలువకొనసాగుతుంది. తాజాగా రాజపేట మండలంలోని కొత్తజాల గ్రామంలో భారీ ర్యాలీతో కాంగ్రెస్ సహా బిజెపి కుల వృత్తి సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజలు, యువకులు మంగళవారం గ్రామ సర్పంచి ఠాగూర్ ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో చేరారు వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డిమాట్లాడుతూ, బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భారతదేశానికి ఆదర్శం అని, కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, గత ఎన్నికల్లో ఒక ఓటు బీఆర్ఎస్ ఒక ఓటు కాంగ్రెస్ కు వేశారని, బీఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గానికి 5వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నుంచి గెలుపొందిన ఎంపీ అభ్యర్థి నియోజకవర్గానికి ఒక్క లక్ష రూపాయల అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. ఏదైనా అభివృద్ధి చేసి ఉంటే ఆలేరు నియోజకవర్గ ప్రజలకు వారు చేసిన అభివృద్ధి పనులను చూపించి ఓటు అభ్యర్థించాలని కోరారు. కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టో తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, పేద మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద 3 వేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ 400, తెల్లరేషన్ కార్డుదారులకి 5లక్షల బీమా, సన్న బియ్యం, రైతులకు 16 వేల రైతుబంధు అమలు చేస్తామని అన్నారు. అటు రాష్ట్రంలో ఇటు ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చెప్పాల మైపాల్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, జాల సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, సంధిల భాస్కర్ గౌడ్, ఠాగూర్ ప్రమోద్ సింగ్, గుర్రం నరసింహులు, రేగు సిద్దులు, బిల్లకూరు రాజు, ఎర్ర గోగుల రాజు, గజ్జల రాజు, సిరిపంగ మహేష్, గంధ మల్ల సురేష్, ఠాకూర్ ధనరాజ్ సింగ్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోగుల జస్వంత్, గ్రామ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన కల్లూరి అనుచర వర్గం

**– సింగారం కుర్రారం గ్రామాల నుండి కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్ లో చేరిక**

**– ఆహ్వానించిన డిసిసిబి చైర్మన్ గొంగిడి, కల్లూరి రామచంద్ర రెడ్డి**





రాజపేట, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): మండలంలోని సింగారం, కుర్రారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి అనుచర వర్గం సుమారు 300 మంది కల్లూరు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం డీసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో నేడు పల్లెలు పట్టణాలతో సమానంగా పరుగులు పెడుతున్నాయని ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. కల్లూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇటీవలే కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్ లో చేరానని చేరానని కెసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ కు ఓటు వేస్తే బురదలో వేసినట్టేనని అన్నారు. పార్టీలో చేరిన వారిలో సింగారం కరుణాకర్ రెడ్డి కుర్రారం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నీల నర్సింహులు బొడ్డు భాస్కర్, ఎర్రగుంట కిషన్, వెంకటేశం, వల్లూరి మహేందర్ సింగారం నుండి కరుణాకర్ రెడ్డి, వీరితోపాటు కల్లూరు అభిమానులు 300 మంది చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, రేకులపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూర్ నరసింహారెడ్డి, జూకంటి బాలస్వామి, సింగారం సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకుదెరువు దారి చూపిన కిరణ్ జీ



గోదావరిఖని, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): నగరంలోని 31వ డివిజన్ శివాజీనగర్‌లోని లింగయ్య రజక, రోజు వారి ఇస్త్రీరి చేసుకుంటూ బ్రతుకుతున్నడు కుల వృత్తిలో ఎంతో ముక్యం అయిన ఇస్త్రి బళ్లను గుర్తు తెలియని వెక్తులు కాల్చడం ద్వారా పరిస్థితి దయనీయంగా మారింది. వృద్ధులైన వారు రోజు పనిలేక కుటికి లేని దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఇట్టి విషయాన్ని స్థానిక న్యాయవాది నంతబాద్ కిరణ్ జీ కి తెలపడంతో హృదయం చెలించి బళ్లను నోనిపించి దారి చూపారు. అంతని వెంట రజక సంగం వ్యవస్థపాకుడు పాలడుగుల కనకరాజు, మషాబత్తుల పవన్, బైరమ్ దిలీప్, పెద్దవేణి శ్రవణ్, సమ్మెత స్వప్న, అడ్డూరి మల్లేష్ రాణి, పుష్ప, బొద్దుల రాజు, రజిత, కనకవ్వ, లక్ష్మారెడ్డి, వెనష్లాంబయం, లక్ష్మారెడ్డి, రాంబాయి, రాయమల్లమ్మ, వంగ వెంకటేశం, రాజేశ్వరి, శ్యామ్, తదితరులు ఉన్నారు.

# మంచు సాక్షిగా మంచిరెడ్డి

## నే గెలిపిద్దాం



**– ఎంకేఆర్ అభిమాని సప్తగిరి**

ఇబ్రహీంపట్నం, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంచి మనసున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ 5వ వార్డుకి చెందిన పోలెపల్లి సప్తగిరి కెద్రీనాథ్ చేరుకుని హిమాలయలోని మంచుకొండల సాక్షిగా కెద్రీనాథ్ శివయ్య ఆశీస్సులు తీసుకుని, మంచిరెడ్డి కిషన్ రెడ్డి మీద అశేష అభిమానాన్ని చాటారు.

# కృష్ణవేణి స్కూల్ కు నేషనల్ తైక్వాండో మెడల్




భువనగిరి టౌన్, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని బహదూర్ పల్లీ క్రాస్ రోడ్, మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్-2023 క్రీడా పోటీలలో 600 మంది క్రీడాకారులు పాల్గొన్నన్నారు. ఈ పోటీలలో భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.కె అర్షద్ "క్యాడెట్ విభాగంలో" జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఘు, అఖిల విద్యార్థి అర్షద్, తైక్వాండో మాస్టర్ గుర్రం రాధ అభినందించారు.

# సునీత గెలుపు కోరుతూ

## కూతుళ్ళ ప్రచారం



ఆలేరు టౌన్, నవంబర్ 7(తీన్మార్ న్యూస్): అమ్మ గెలుపు కోసం కూతుర్లు నడుం బిగించారు. ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ ఆమె కూతుర్లు అంజని, హర్షిత మంగళవారం మండలంలోని కొలనుపాక లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ మామిడాల అనిత, గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మడిపల్లి సురేష్ గౌడ్, నాయకులు మిట్టపల్లి పాండు గౌడ్, బాశెట్టి రాజు, సొంటెం ప్రవీణ్, చిరబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**– ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నరేష్**

ఆలేరు టౌన్, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆలేరు మండలంలోని కంది గడ్డ తండాలో బిఆర్ఎస్ ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోరిలాల్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి నాయక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాల నాయకులు ఎన్నికల తరువాత కనిపించరు

**– బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





ఇబ్రహీంపట్నం, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బోంగ్లూర్ లో జరిగిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమావేశమై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలయిపోగానే ప్రజలను మరిచిపోవడం కాంగ్రెస్ నైజమని, 55 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఇంటి ముందు అభివృద్ధి, కంటి ముందు సంక్షేమం, మేలు చేసే కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నరని అన్నారు. టికెట్ల కోసం ఢిల్లీకి పరిగెత్తే నాయకులు ప్రజలకేం చేయగలుగుతారు అని, తెలంగాణ ఆత్మగౌరవపతాక మన గులాబీ జెండా మంచి చేసింది మనమే ప్రజలు గెలిపించేది మనల్నే,కారు గుర్తుకే తెలంగాణ ప్రజలు అండ అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ తీగల కృష్ణా రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారులకు గుట్టలు క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): తుర్కయాంజాల్ లో మంగళవారం రోజు ప్రజాసంఘాల కార్యాలయంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి ఆద్వర్యం లో రాష్ట్ర అధ్యక్షులు ఇడ్డగొట్టి సాయిలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా వారి బతుకులు మాత్రం మారలేదని అన్నారు. వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని సమాజానికి దూరంగా ఉన్నారని, ఈ రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీలు ఉన్న ఇప్పటికి కూడా ఒక్క పైసా కూడా ఖర్చు చేయడం లేదన్నారు. అంతే కాకుండా వడ్డెర వృత్తిదారులు చనిపోతే కనీసం ఎక్స్గ్రేషియా కూడా చెల్లించడం లేదని కాబట్టి వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించి వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏలాంటి ఈఎండి లేకుండా 30% ప్రభుత్వ పనుల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గోగుల రాజు, కుంచం శంఖర్, గుంజె బాలరాజు, ఇడ్డగొట్టి ఓడ్డన్న, పసుపుల శ్రీను, దండుగుల బాలయ్య, నర్ర పాండు, గండికోట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు తండా మండల కేంద్రంగా ఏర్పాటు కోసం కృషి చేస్తా

**– సుబ్లేడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు**
**– గిరిజన ప్రజల, నిరుద్యోగుల మద్దతో పాలేరు గడ్డ పై నిరుపేద అభ్యర్థి గెలవడం ఖాయం**
**– పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోత్ సురేష్ నాయక్**




పాలేరు, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రూరల్ మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పాలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో గిరిజన ప్రజల మద్దతుతో అసెంబ్లీకి వేళ్ళడం ఖాయమని, నిరుద్యోగులు నా అభ్యర్థిత్వాన్ని స్వాగతీస్తున్నారని, గిరిజన సంక్షేమ సంఘం మద్దతుతో నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, యువత మద్దతూ భారీ సంఖ్యలో ప్రకటించడం జరిగిందనీ అన్నారు. పాలేరు నియోజకవర్గ స్థానిక బడుగు బలహీన వర్గాల, గిరిజన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్ననీ గిరిజన ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలనీ గెలిచిన వెంటనే బచ్చోడు తండా కేంద్రంగా మండలం కోసం పోరాడుతానని, పేదలందరికీ ఇల్లు మంజూరు చేయిస్తాననీ, గిరిజన, దళిత బంధు అర్హులైన వారికి ఇచ్చే విధంగా పోరాడుతానని, ప్రతీ గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ కోసం పోరాడీ నిర్మిస్తానని, గ్రామాభివృద్ధి కోసం నిరంతరంగా శ్రమీస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమాల్లో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ నరేష్ నాయక్ కూసుమంచి మండల నాయకులు ధారావత్ వెంకన్న, సురేందర్ నాయక్, లాలు నాయక్, నరేష్ నాయక్, తిరుమలాయపాలేం మండల నాయకులు సీతారాం నాయక్, మోహన్ నాయక్, మహేష్, రఘు, అంకీల్, నవీన్, రాన, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 పథకాలపై ముమ్మర ప్రచారం









యాచారం, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారంటీ పథకాలను గ్రామశాఖ అధ్యక్షులు గిరి గాలయ్య అద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలందరికీ వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 రూపాయలుఆర్థిక సహాయం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం.రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా 15 వేల రూపాయల ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం, వరి పంటకు 500 రూపాయల బోనస్, గృహ జ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఐదు లక్షల ఆర్థిక సాయం ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు, చేయూత పథకం కింద అర్హులైన వారికి నెలకు 4000 రూపాయల పింఛను, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. తెలంగాణలో ప్రజా సంక్షేమం బాగుండి, సమ సమాజ స్థాపన జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, కావున ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు చిన్నోల మల్లేష్, సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్, మాజి సర్పంచ్ చిన్నోల పద్మజ జాంగీర్, వార్డు మెంబర్ దేరంగుల కృష్ణ, మాజి కో ఆప్షన్ సభ్యులు దావూద్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంనాథ్ రెడ్డి, మాస బాల్‌రాజ్, కాళ హస్తి, బట్టు శ్రీను, రవి, ఎంఆర్ఆర్ మాల్ గ్రామ యూత్ అధ్యక్షులు పొలమోని రామలింగం, దేరంగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల నిర్ణయం మేరకు పోటీ

**– టీడీపీ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు మందపల్లి రజినీ**





పాలేరు, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): తెలుగుదేశం పార్టీని నమ్ముకొని ఇన్నాళ్లు పార్టీ కోసం కట్టుబడి ఉన్నా పార్టీ ఇంత వరకు జిల్లాలో పోటీ చేస్తే అభ్యర్థుల ఎంపిక కోసం ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు అయిన పార్టీ కోసం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం స్వతంత్ర అభ్యర్థిగా పాలేరు నుండి పోటీకి దిగనున్నట్లు మందపల్లి రజినీ తెలిపారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కోసం 30 ఏళ్లుగా మా కుటుంబం మొత్తం సేవా చేసింది. పాలేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే క్రమంలో ఎంతో కృషి చేశాము..కానీ తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయాడు. కనీసం సమాచారం ఇవ్వ కుండానే పార్టీ మారాడు. దీంతో తెలుగు దేశం కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. కార్యకర్తల అభీష్టం మేరకు పాలేరు నుండి పోటీకి దిగనున్నట్లు రజినీ తెలిపారు. డ్వాక్రా గ్రూపులో, మండల సమాఖ్యలో సభ్యురాలుగా ఉన్నాను. వారి మద్దతు కూడా నాకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్లగోపుల లింగయ్య, వెంకటేశ్వర్లు, షేక్ ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి లక్ష రూపాయల జరిమానా

**– రౌడీ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**
**– జిల్లా యస్.పి కె.అపూర్వ రావు ఐపిఎస్**




నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణం లో ప్రజలు ఓటు హక్కు వినియోగంచుకునటకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తూ శాంతి భద్రతల విఘాతం కలిగించే వారి పట్ల ఎప్పుడికప్పుడు నిఘా పెడుతూ జిల్లాలో పాత నేరస్థులు, రౌడీ షీటర్లు, గత ఎన్నికల్లో శాంతి భద్రతల విఘాతం కల్గించి పలు కేసులలో ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేసినప్పటికీ మిర్యాలగూడ ఒకటవ పట్టణ పరిధిలో గల గాంధీ నగర్ కి చెందిన రౌడీ షీటర్ ఇంజమూరి కొండల్ అనే వ్యక్తిని ఎన్నికల నిబంధనల ప్రకారం బైండవర్ చేసిన మరుసటి రోజే నిబంధనలను అతిక్రమించి అదే కాలనీకి చెందిన సాయి అనే వ్యక్తి పై దాడి చేయగా బాధితుడి పిర్యాదు మేరకు నిందితుడు కొండల్ పైన మిర్యాలగూడ ఒకటవ పట్టణ సీఐ రాఘవేందర్ కేసు నమోదు చేసి బైండవర్ నిబంధనలను అతిక్రమించినందుకు గాను రెండవ సారి మిర్యాలగూడ తహాసిల్దర్ హరిబాబు ముందు హాజరు పరచగా నిందితునికి ఒక లక్ష రూపాయల జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణం ప్రజలు ఓటు హక్కు వినియోగంచుకునుటకు జిల్లా పోలీస్ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమించి శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల వరకు జరినమా గానీ ఒక సంవత్సరంపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. ఎవరైన రౌడీ కార్యకలపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే డైయల్ 100 గానీ సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరు తెలిపారు.

# భువనగిరి పట్టణంలో ఆకస్మిక తనిఖీలు

## నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు





భువనగిరి టౌన్, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): పట్టణంలోని పలు స్వీట్ హౌస్ లపై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా దాడులు జరిపారు. స్వీట్ హౌస్ ల అపరిశుభ్రత గమనించి, శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

# ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): మండలంలోని నిధాన్ పల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సల్ల రాజ మల్లయ్య ఇటీవల హఠాత్తుగా మరణించడంతో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల మొగులయ్య రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కడారి మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు కడారిబిక్షమయ్య, దయ్యాల భిక్షమయ్య, సల్ల లాలయ్య, నారపాక రవి, కొడతాం నాగభూషణం, వర్కల స్వామి, చల్ల శ్రీశైలం, సల్ల అశోక్, నారాపాక యాదయ్య, కడారి నరేష్, కడారి మహేష్, వర్కల శీను, చల్ల పర్వతాలు, చల్ల సోములు, కడారి మహేష్, చల్ల మహేష్, కడారి నర్సింహా, చల్ల మురళి, చల్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్లూ యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ అప్రజాస్వామిక చర్యలు ఖండించండి

**– విద్యార్థులను రౌడిలా అరెస్ట్ చేసి,కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్య**
**– తక్షణమే కేసులు వెనక్కి తీసుకోవాలి**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ డిమాండ్**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ఇంగ్లీషు అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్శిటీ( ఇఫ్లూ)లో గతనెల 18వ తేదీన విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. విద్యార్థినిపై దాడి జరగడం వల్లన విద్యార్థులకు భద్రత కల్పించడంలో అడ్మినిస్ట్రేషన్ విఫలం అయింది. క్యాంపస్ లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా వి.సి.నిర్లక్ష్యం చేస్తున్నారు. వైస్-ఛాన్సలర్ అతని పదవికాలం పూర్తయిన తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం అండదండలతో యూనివర్శిటీలో విద్యార్థి హక్కులు కాలరాస్తున్నారు. క్యాంపస్ డెమోక్రసిని లేకుండా హక్కులు హరిస్తున్నారు. విద్యార్థిని పై జరిగిన దాడిని నిగ్గు తెల్చాలని విద్యార్థులు ఆందోళన కోనసాగిస్తునే ఉన్నారు. ఈరోజు నిరసన దీక్ష చేస్తున్న విద్యార్థులను ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు గేట్లకు తాళం వేసి నిర్బంధం చేశారు. వారికి మద్దతుగా నిలబడిన హెచ్.సి.యు. విద్యార్థులను గేట్ ముందు బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్ట్ చేసిన విద్యార్థులలో 16మంది అమ్మాయిలను నిన్న సాయంత్రం 7:00 గంటల వరకు నిబంధనలు అతిక్రమించి పోలీసుస్టేషన్ లో నిర్బందించారు. అక్రమ కేసులు నమోదు చేశారు. మొత్తం 32 మంది విద్యార్థులపై క్రిమినల్ కేసులు పెట్టారు, వారి వివరాలు చెప్పాలని, ఆధార్ కార్డులు ఇవ్వాలని బలవంతంగా బెది రింపులు చేశారు. విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోరాడిన విద్యార్థులపై గతంలోనే 12 మందికి క్రిమినల్ కేసులు నమోదు చేశారు. మళ్ళీ ఈరోజు కేసులు నమోదు చేశారు. ఇఫ్లూయూనివర్శిటీ యాజమాన్యం, వి.సి.విద్యార్థులను రౌడిలుగా భావించి అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు. నిర్బందించి, బెదిరిం పులు చేస్తూ విద్యార్థులు హక్కులు కాలరాస్తున్నారు. తక్షణమే వైస్- ఛాన్సలర్‌ను భర్తరఫ్ చేయాలి, విద్యార్థులపై దాడి చేసి అక్రమంగా పెట్టిన కేసులను రద్దు చేయాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తరుపున,వారికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. క్యాంపస్ లో విద్యార్థి హక్కులు కాపాడేందుకు వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు








నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): నార్కట్ పల్లి మండలం, చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొత్త సురేష్ యాదవ్, గుండెబోయిన నాగరాజు, ముత్యాల శివ, బొబ్బిలి శంకర్, బొబ్బిలి గణేష్, బాలు యాదవ్, గుండెబోయిన పరమేష్ ,కొత్త అశోక్, జంగిల్ శంకర్, జానీ, గుండబోయిన అనిల్, తదితరులు ఉన్నారు. కేతపల్లి మండలం కొత్త పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 మంది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మంద అశోక్, చింత ప్రభాకర్, చందుపట్ల శేకర్, చందుపట్ల రవీందర్, మునగ లక్ష్మయ్య, చింత సర్వయ్య, చింత సైదులు, తదితరులు ఉన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు సుమారు 50 మంది నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాల నవీన్, చల్ల కుమార్, దేశపాక సాయి, బూడిద ప్రవీణ్, కురెళ్ళ సురేష్, కుక్కల సిద్దు, వంగూరి అరుణ్, దండు శేకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మర్డర్ మిస్టరీ

**- ప్రకాష్ రావుని హతమార్చిన భార్య కూతురు**

**- కేసు వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ ఉపేందర్**




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): అనుమానంతో వేధిస్తున్నాడని భార్య, కూతురు కలిసి ప్రకాష్ రావు పై మొఖంపై దిండు పెట్టి గొంతు కోసి హతమార్చి పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన సిరిసిల్ల లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణ శివనగర్ కు చెందిన లేచర్ల ప్రకాష్ రావు అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మరణించాడని ప్రకాష్ రావు అంతక్రియలు కూడా అనుమానాస్పదంగా జరిపారని ఈనెల నాలుగో తేదీన శాంతి కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వారిని విచారణ జరపగా ప్రకాష్ రావు అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తూ తన భార్య స్వప్న,తన కూతురు ఉషశ్రీ లను అక్రమ సంబంధాలు పెట్టుకున్నారంటూ ప్రతిరోజు అనుమానిస్తూ ఉంటాడని, ఎలాగైనా తను అడ్డు తొలగించుకోవాలని ఈనెల ఒకటో తేదీ అర్ధరాత్రి ప్రకాష్ రావు నిద్రిస్తున్న సమయంలో కూతురు ఉష శ్రీ దిండు తో ముఖంపై పెట్టి భార్య స్వప్న కత్తితో గొంతు కోసి హతమార్చినట్టు తెలిపారు. ప్రకాష్ రావు మృతదేహాన్ని కత్తులతో గొడ్డలితో ముక్కలు చేసి వేరే ప్రదేశాలకు తరలించాలని చూసి, ఇంటిలోనే గొయ్యి తీసి పాతిపెట్టాలని చూడగా రెండు ప్రయత్నాలు విఫలం కావడంతో ఇంటిలోనే పెట్రోల్ పోసి తగలబెట్టారని అన్నారు. సగం కాలకపోవడంతో దుర్వాసన రావడం వల్ల నాలుగున బంధువుల సహాయంతో వారు మృదహాన్ని ఖననం చేసినట్టు తెలిపారు. కేసు దర్యాప్తులో ప్రకాష్ రావుని తన భార్య, కూతురు హత్య చేసినట్లుగా వెల్లడైంది. హత్యకు ఉపయోగించిన పరికరాలు స్వాధీనపరచుకొని రిమాండ్ కు పంపినట్లు పట్టణ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు.

# జవహర్ నగర్ ప్రథమ పౌరురాలికి అవమానం

## అంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్

**- బిఆర్ఎస్ పార్టీ మహిళా లీడర్ల దుస్థితి**

**- అధికార పార్టీలో మహిళలకు అవమానం జరగడం సిగ్గుచేటు**

**- బీసీ సంఘం నాయకులు**



జవహర్ నగర్, నవంబర్ 07(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రి మల్లారెడ్డి రోడ్డు షోలో మేయర్ మేకల కావ్య కు అవమానం జరిగిందా? మంత్రి మల్లారెడ్డి రోడ్డు షో లో భాగంగా మంత్రి మల్లారెడ్డి కాళ్లు తగిలిన సందర్భంలో మేయర్ అసంతృప్తికి గురయ్యారా ? అంటే అవుననే చెబుతున్నాయి ఈ ఫోటో నిదర్శమని బీసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ లో ఒక బీసీ మేయర్ అయిన కావ్య భుజాలపైన కాళ్లు పెట్టి మంత్రి మల్లారెడ్డి అహంకారాన్ని ప్రదర్శించారని బీసీ సంఘం నాయకులు, మరియు కురుమ సంఘం నాయకులు, మరియు మహిళా సమాజం, బహుజన వర్గాలు బిఆర్ఎస్ మంత్రి మల్లారెడ్డి పై దుమ్మెత్తి పోస్తున్నారు.

# బహుజన ముక్తి పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్

**- నామినేషన్ దాఖలు చేసిన పల్లేటి రమేష్ కుమార్**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): భారత రాజ్యాంగమే మా మేనిఫెస్టో ప్రకటించిన పల్లేటి రమేష్ కుమార్ మంగళవారం నాడు సూర్యాపేటలో ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలుపరిస్తే ఈ దేశంలో ప్రతి వ్యక్తి భవిష్యత్తుకు మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి ఆదేశిక సూత్రాలను అమలుపరిస్తే, ఆదేశిక సూత్రాలలో ఉన్నటువంటి ప్రతి విషయాన్ని కూడా అమలుపరిస్తే ఈ దేశంలో పేదరికం, కులమత వ్యత్యాసాలు ఉండవని అన్నారు. సంపద కొద్దిమందికే కాకుండా ప్రతి పౌరుడి అందించి, సామాన్యుల ప్రయోజనాలకు ఆర్థిక లభ్యత లభిస్తుందని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య భేదాభిప్రాయాలు లేకుండా ఉద్యోగాలలో గౌరవ జీవితాన్ని, సమాజంలో గౌరవంగా జీవించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ దేశంలో ఎన్నో కార్మికుల చట్టాలు వచ్చాయని అయినా కూడా కార్మికుల జీవితాలలో మార్పు రాలేదని అన్నారు. బాల కార్మికులు ఏర్పడకుండా మరియు ప్రతి పేదవాడికి ఉచిత న్యాయాన్ని అందించవచ్చు అని అన్నారు. గ్రామపంచాయతీలో గాని, మున్సిపాలిటీ లలో గాని, చట్టాలను సక్రమంగా అమలుపరిస్తే ఈ దేశంలో ప్రతి వ్యక్తి ఎదుగుదలకు అవకాశం ఉంటుందని అన్నారు. దేశం ఎదగడానికి కావలసిన ప్రతి ఒక్క అంశం భారత రాజ్యాంగం రాసినటువంటి అంబేద్కర్ పొందుపరచారని, ఈ యొక్క ఆదేశిక సూత్రాలను ఈ యొక్క భారత రాజ్యాంగాన్ని సక్రమంగా అమలుపరిస్తే ఏ రాజకీయ పార్టీకి మేనిఫెస్టో అవసరం ఉండదని కూడా అన్నారు. బహుజన ముక్తి పార్టీ యొక్క మేనిఫెస్టో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి ఆదేశిక సూత్రాలలో ఏడు సూత్రాలను తీసుకొని వారి మేనిఫెస్టో గా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ యొక్క నామినేషన్ కు లక్ష్మణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి...ఆచూకీ కోసం గాలింపు

**- అప్పుల బాధ తట్టుకోలేక వెళ్లినట్టు ఫోన్ కాల్స్**

**- చనిపోతానని చెప్తున్న ఘటన**

**- కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



రామన్నపేట, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): మండలంలోని నిధానపల్లి గ్రామానికి చెందిన వరకాల శివ కుమార్ వాళ్ళ అన్న వరకాల సురేష్ వయస్సు 27 సంవత్సరాలు, ఈ నెల 5వ తేదీ రోజున ఉదయం 08:00 గంటల సమయంలో ఇంట్లో నుండి బయటికి వెళ్ళిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో పాటు వారి ఇంటికి చుట్టూ పక్కల వారికి ఫోన్ చేసి తనకి అప్పులు ఎక్కువ అయినాయి, తాను చనిపోతున్నానని, అదేవిధంగా తన భార్య ను పుట్టింటికి వెళ్లిపోవాలని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారని, ఎక్కడ ఉన్నారో ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు రామన్నపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని, అట్టి పిర్యాదు మేరకు రామన్నపేట ఎస్ఐ ఎం.లక్ష్మయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భారీ ప్రజానికంతో నామినేషన్ వేసిన బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని







నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని నకిరేకల్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి అనంతరం అక్కడి నుండి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేశారు.




అనంతరం ఆమె ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జిగా ఉంటూ, ప్రతి ఒక్క ప్రజా సమస్యలపై ప్రజల మద్దతుగా ఉంటూ పోరాటం చేయడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామ గ్రామానికి, పల్లె పల్లెకు తిరుగుతూ ఉంటే ప్రజలు ఏనుగు గుర్తుకు బ్రహ్మరథం పడుతున్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు వర్గ పోరు తప్ప ప్రజా సమస్యల పైన పట్టించుకోలేదు. రాజ్యాంగమే మేనిఫెస్టో ఉండే విధంగా బహుజన్ సమాజ్ పార్టీ విద్యా, వైద్యం, ఉపాధి, ఉండే విధంగా కృషి చేస్తాను. ప్రజల పక్షాన ఉంటానని ఒకసారి ఏనుగు గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్, వివిధ మండల అధ్యక్షులు, మండల కమిటీ లు, బూత్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు మరో అడుగు



సిరిసిల్ల:2017 జనవరిలో జిల్లాను ఓడీఎఫ్గా తర్వాత 2022 డిసెంబరులో ఓడీఎఫ్ ప్లస్ స్థానానికి చేరుకుంది. ఓడీఎఫ్ ప్లస్ ప్లస్కు చేరాలంటే గ్రామాల్లోని మరుగుదొడ్ల వినియోగం, నిర్వహణ సక్రమంగా జరగాలి. దీని కోసం ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్టీపీ)లు అవసరం. వీటి నిర్మాణానికి రూ.లక్షల్లో నిధులు అవసరం. సిరిసిల్ల పురపాలికలోని ఎఫ్ఎస్టీపీని పంచాయతీలకు వినియోగించుకునేలా జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నారు. ఇది విజయవంతమైతే ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం (నేషనల్ ఫీకల్ స్లడ్జ్ సెప్టేజ్ మేనేజ్మెంట్) పాలసీతో జిల్లాకు ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ జాబితాలో చేరుతుంది. దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్లో స్వచ్ఛత కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం ద్రవ వ్యర్థాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ స్థానానికి యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సిరిసిల్ల పురపాలికలో ఈ ప్రక్రియను చేపడుతున్నారు. 2030 నాటికి దేశంలో మెజారిటీ పల్లెలు ఇందులోకి తీసుకొచ్చేందుకు కేంద్రం ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం పాలసీని తీసుకొచ్చింది. స్వచ్ఛభారత్లో నిర్మించుకున్న మరుగుదొడ్ల నిర్వహణ లేదు. ఒకవేళ వీటిని శుభ్రం చేసుకునే సమయంలో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తున్నారు. ఇలా చేయడం వల్ల అక్కడి ప్రాంతం కలుషితంతోపాటు వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నారు. దీనిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలనేది ఎన్ఎఫ్ఎస్ఎస్ఎం ముఖ్య ఉద్దేశం. జిల్లాలోని పంచాయతీల్లో ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలకు యంత్రాంగం సమాయత్తమవుతోంది. వాస్తవానికి ప్రతి మూడేళ్లకోసారి మరుగుదొడ్ల ట్యాంకులను శుభ్రం చేసుకోవాలి. కానీ ఏళ్ల తరబడి అలానే ఉంచుతున్నారు. 2011 లెక్కల ప్రకారం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1.38 లక్షల గృహాలున్నాయి. వీటిలో 1.07 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. వీటిలో నిర్వహించాల్సినవి సుమారు 40 వేల వరకు ఉంటాయని అంచనా. వీటిపై పూర్తిస్థాయిలో లెక్కలు తీయాల్సి ఉంది.లి సిరిసిల్ల పురపాలికలో 2019 నుంచి ఎఫ్ఎస్టీపీ వినియోగంలోకి వచ్చింది. పట్టణంలో ద్రవ వ్యర్థాల సేకరణకు వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేశారు. పురపాలికలో రూ.పది వేలు డిపాజిట్ చేసిన వారికే తరలించేందుకు అనుమతినిచ్చారు. ఇలా నమోదు చేసుకున్న వాహనాలకు వ్యర్థాల తరలింపులో ఒక ట్యాంకుకు రూ.1500లుగా ధర నిర్ణయించారు. దీని కోసం పురపాలికలో ప్రత్యేకంగా కాల్ సెంటర్ను ఏర్పాటు చేశారు. తొలుత ఆరు వాహనాలు నమోదు చేసుకోగా ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఇదే పద్ధతిని పంచాయతీల్లో అమలు చేసేలా ప్రణాళికలు చేస్తున్నారు. కాకపోతే పంచాయతీల నుంచి సిరిసిల్ల దూరాన్ని బట్టి ధరను నిర్ణయిస్తారు. తర్వాత దశల వారీగా మండలానికి ఒక ఎఫ్ఎస్టీపీని నిర్ణయించేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ద్రవ వ్యర్థాల వాహనాల తరలింపు వాహనాల కొరత ఉండటంతో సిరిసిల్ల పురపాలికలో మహిళా సంఘాలకు ఎన్ఎస్కెఎఫ్డీసీ (నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్) కింద రుణాలు ఇస్తున్నారు. దీనికి రెండు సంఘాలు ముందుకొచ్చాయి. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. దీంతో వాహనాల సంఖ్య పెరుగుతుంది.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఎరుకల(మంత్రి) మల్లయ్య గౌడ్

**- పరామర్శించిన జిల్లా అధ్యక్షులు పరిటాల**



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 07(తీన్మార్ న్యూస్): అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రి మల్లయ్య గౌడ్ ను సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ పరామర్శించారు. జిల్లాలోని ఆత్మకూర్ మండలం, కూరెళ్ల గ్రామానికి చెందిన గౌడ సొసైటీ మెంబర్ ఎరుకల (మంత్రి) మల్లయ్య గౌడ్ పక్షవాతం వచ్చి, బాధ పడుతూ ఉప్పల్ కాకతీయ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న పరిటాల మా జిల్లాలో ఓ గౌడ కుటుంబానికి అపద వచ్చిందని వెంటనే స్పందించి అతని బాగోగులు అడిగి తెలుసుకుని, కుటుంబానికి అండగా నిలబడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సుధగానీ మల్లేష్ గౌడ్, గనగాని శ్రీను గౌడ్, ఎరుకల స్వామి, కప్పల నర్సయ్య గౌడ్, సుధగానీ నాగయ్య గౌడ్, బుర్ర జహంగీర్ గౌడ్, తదితర గౌడ సోదరులు పాల్గొన్నారు.

# తీరిన రహదారి అవస్థలు

నార్నూర్, : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులు బాగుపడ్డాయి. రాకపోకలు సాగించడానికి వీలులేని ఎన్నో రహదారులు నేడు తళతళలాడుతూ దర్శనమిస్తున్నాయి. అధ్వానంగా మారిన రోడ్డుపై ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు బారిన పడిన ఘటనలూ ఉన్నాయి. మండలంలోని మాల్కుగూడ రోడ్డుపై కాలినడకా కష్టంగా ఉండేది. ప్రజల ఇబ్బందులను గమనించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ సమన్వయంతో రహదారి అభివృద్ధికి రూ. 1.25 లక్షలు మంజూరు చేయించారు. దీంతో మాల్కుగూడ నుంచి మలంగి వరకు ఏడు కిలో మీటర్ల మేర బీటీ రోడ్డు వేశారు. జడ్పీ చైర్మన్ ప్రత్యేక చొరవతో ఆర్అండ్బీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేశారు. బీటీరోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ప్రయాణం సాఫీగా సాగుతున్నది. ప్రయాణ కష్టాలు తీరడంతో నార్నూర్ నుంచి ఆసిఫాబాద్కు వెళ్లే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాల్కుగూడ నుంచి మలంగి వరకు రోడ్డు వేయడం సంతోషంగా ఉంది. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డాం. గతంలో పాలకులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు.

# యూట్యూబ్ చూసి నకిలీ నోట్ల ముద్రణ

కడప, : కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో కలకలం రేపుతున్న నకిలీ నోట్ల కేసులో కీలక వివరాలను దర్యాప్తు అధికారులు సేకరించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో ఒకరైన పుల్లలరేవు రాజు వ్యవహారమే ప్రత్యేకాంశంగా మారింది. నకిలీ నోట్లను కాస్త పరిజ్ఞానమున్న వారు ఇట్టే గుర్తిస్తారు. రాజు తయారు చేసిన నోట్లు అసలును పోలినట్లే నాణ్యంగా ఉన్నట్లు అధికారుల విచారణలో తేలింది. దీనికి కారణం.. యూట్యూబ్ చూసి నోట్లు ముద్రించే విధానం రాజు నేర్చుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. రాజు ముద్రించే నోట్లను నకిలీవని త్వరగా గుర్తించడం సాధ్యం కాదని, ముద్రణ అవసరాల కాగితం కోసం పలు ప్రాంతాలలో పరిశీలించి ఎంపిక చేసుకున్నట్లు ఓ అధికారి తెలిపారు. బార్లు, థియేటర్లు, పెట్రోలు బంకులు, పబ్‌లను లక్ష్యంగా చేసుకుని నగదును మార్చేందుకు నిందితులు రజని, చరణ్‌సింగ్ తదితరుల సహకారం తీసుకున్నట్లు వివరించారు. దొంగనోట్ల కుంభకోణంలో కీలక పాత్రధారిణి, ప్రొద్దుటూరు వైకాపా నాయకురాలు, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ డైరెక్టరుగా రజనీ తమ పదవుల అండతోనే నేర సామ్రాజ్యం వైపు అడుగులు వేశారు. గతంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురి నుంచి రూ.లక్షలాదిగా వసూళ్లకు పాల్పడి చివరికి ఐపీ పెట్టి అందరినీ మోసం చేయడంతో అప్పట్లో ఆమెపై పోలీసు కేసు నమోదైంది. కొంత కాలం కడప కేంద్రంగా నివాసం ఉంటూ కార్యకలాపాలు నడిపించిన ఆమె వైకాపా అధికారంలోకి రాగానే ప్రొద్దుటూరు చేరుకుని నేతలకు పరిచయమైంది. స్థానిక నేతల నుంచి మంత్రులు, సలహాదారులతో ఫొటోలు తీసుకుని వీటిని ఆసరా చేసుకుని అక్రమాలకు తెరలేపారు.



దొంగనోట్ల వ్యవహారంలో నిందితుడైన చరణ్‌సింగ్ రజనికి సమీప బంధువుగా ప్రచారం జరుగుతోంది. ఈయన ప్రొద్దుటూరులో ప్రజారోగ్యశాఖ డీఈ కార్యాలయంలో పొరుగుసేవల కార్మికునిగా విధులు నిర్వహించారు, విధుల్లో ఉండగానే దొంగనోట్ల మార్పిడికి రజని రంగంలోకి దించినట్లు ప్రచారం జరుగుతోంది. రజనికి విజయవాడలో ఆస్తులున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈమె చరవాణి ఆధారంగా కర్ణాటక పోలీసులు విచారణ ముమ్మరం చేయడంతో స్థానికంగా కొందరి నేతల్లో వణుకు మొదలైంది. చరవాణి నంబర్లు, సందేశాలు, వాట్సాప్‌ల ఆధారంగా దొంగనోట్ల మార్పిడి ముఠాలో ఇంకా ఎవరున్నారనే విషయమై దర్యాప్తు సాగిస్తున్నారు. నోట్ల తయారీ ప్రాంతాలు, ఎక్కడెక్కడ మార్చారనే విషయాలు రాబట్టే ప్రయత్నాల్లో కర్ణాటక పోలీసులున్నారు. త్వరలో ప్రొద్దుటూరు, కడప, జమ్మలమడుగు ప్రాంతాల్లో విచారణకు కర్ణాటక పోలీసులు రానున్నట్లు సమాచారం..

## బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ఎస్సై అవగాహన



నార్పల : మండల పరిధిలోని కేశేపల్లి పప్పూరు పాఠశాలల్లో విద్యార్థినీలకు సైబర్ క్రైమ్ బాల్య వివాహాలపై ఎస్సై రాఘవరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. చదువుకునే పిల్లలకు ఎవరైనా తల్లిదండ్రులు బలవంతంగా పెళ్లి చేయాలని చూస్తే చైల్డ్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు కూడా అధికమయ్యాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి మీ ఆధార్ నెంబర్లు బ్యాంక్ అకౌంట్‌లు అడిగితే చెప్పకూడదని అలా చెబితే ఖాతాల్లో ఉన్న డబ్బులు మొత్తం మాయం చేస్తారని దీనిపైన విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఆర్థిక లావాదేవీ లకు సంబంధించి ఎలాంటి సమాచారం అయినా సమీపంలోని బ్యాంకు లకు స్వయంగానే వెళ్లి అధికారులతోనే మాట్లాడి తెలుసుకోవాలని ఫోన్లలో ఎలాంటి సమాచారం తెలపకూడదని వివరించారు. 1930, 100 లకు సమాచారం అందివ్వాలని తెలిపారు.ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు కూడా అధికమయ్యాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి మీ ఆధార్ నెంబర్లు బ్యాంక్ అకౌంట్‌లు అడిగితే చెప్పకూడదని అలా చెబితే ఖాతాల్లో ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈశ్వ రయ్య, పోలీస్ సిబ్బంది చలపతి, నందగోపాల్, దివాకర్, హరి, రాము, రామాంజనేయులు, గౌస్ మసూద్, హరినాథ్ రెడ్డి, నాయక్, ఆదినా రాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యామ్నాయం.. నిధుల్లేక నిరుత్సాహం

# అసంపూర్తిగా విద్యుత్తు దహన వాటికలు

చిత్తూరు: 2019లో 14వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.80 కోట్లతో పనులు చేపట్టగా ఇప్పటికీ గోడల నిర్మాణమే పూర్తయింది. పైకప్పు నిర్మించాల్సి ఉంది. ఇదే పని చేపట్టడానికి మరో రూ.80 లక్షలతో కొంతకాలం క్రితం 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదనలు పెట్టారు. పనులు ఎప్పుడు పున: ప్రారంభమవుతాయి? ఎప్పుడు అందు బాటులోకి వస్తుందో తెలియని పరిస్థితి. అడుగు భూమి కోసం అన్నద మ్ముల మధ్య అనుబంధాలు తెగుతున్నాయి.. మనిషి చనిపోయిన తర్వాత పూడ్చటానికి ఆరు అడుగుల నేల లేక కుటుంబసభ్యులు, ఆత్మీయులు ఇబ్బందులు పడుతున్న తరుణమిది.. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పట్టణాల్లో శ్మశానాల సమస్య తీవ్రంగా ఉంది.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధి విస్తరిస్తుండటం, జనాభా పెరుగు తుండటంతో శ్మశానాలూ అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వృద్ధాప్యం, అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఎవరైనా మరణిస్తే మరుభూమిలో స్థలం లేక అవస్థలు పడుతున్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని నగరాలు, పట్టణాల్లోని శ్మశాన వాటికలు సమస్యలకు నిలయంగా మారాయి. నీళ్లు, రహదారి సౌకర్యం లేక లేక మృతుల కుటుంబీకులు, బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. భూములకు విలువ పెరగడంతో చాలాచోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. చిత్తూరు నగరంలో సుమారు 20 వరకు శ్మశాన వాటికలు ఉండగా అధిక శాతం ప్రాంతాల్లో కనీస సదుపాయాలు కరవయ్యాయి. ఈక్రమంలోనే చిత్తూరు నగరంలోని కైలాసపురంలో మూడేళ్ల క్రితం విద్యుత్తు దహన వాటిక పనులు మొదలుకాగా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు వెనక్కు పోవడంతో తాజాగా 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదనలు పెట్టినా.. పనులు ప్రారంభం కాలేదు. ఇది పూర్తయితే కొంతమేర కాలుష్యం కూడా తగ్గుముఖం పడుతుంది. పుంగనూరు, పలమనేరు, నగరి పురపాలికల్లోనైతే ప్రతిపాదనలు కూడా లేవు. కుప్పంలోనూ ఇదే పరిస్థితి. శ్రీకాళహస్తి పురపాలికలో రూ.2 కోట్లతో విద్యుత్తు దహన వాటిక నిర్మించాలని నిర్ణయించగా పనులు



నెమ్మదిగా జరుగుతున్నాయి. ప్రస్తుతం సంబంధిత యంత్రాన్ని బిగించే పని మిగిలి ఉంది. మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నియోజకవర్గం పుత్తూరులో గుత్తేదారుకు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిపేశారు. తిరిగి ఎప్పుడు చేపడతారన్నది ప్రశ్నార్థకంగా మారింది. తిరుపతిలో 9 శ్మశాన వాటికలు ఉన్నాయి. అందులో హరిశ్చంద్ర శ్మశాన వాటికను రూ.90 లక్షలతో ఆధునికీకరించారు. బాలాజీ కాలనీలో శ్మశానాన్ని తుడా, కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేయాలని తలచి పనులకు శంకుస్థాపన జరిగి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. లక్ష్మీపురం సర్కిల్‌లోని శ్మశాన వాటికను 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి చేయాలని పులుమార్లు టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారులు ముందుకురాలేదు. ఇటీవల కౌన్సిల్ సమావేశంలో చర్చించి మధ్యేమార్గంగా గుత్తేదారులకు పనులు అప్పగించారు. ప్రస్తుతానికి ప్రహరీనే నిర్మించారు. శ్మశానాల్లో స్థల సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం విద్యుత్తు దహన వాటికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వివిధ పథకాల కింద పనులు ప్రారంభించినా బిల్లులు రాక గుత్తేదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా వీటిని మధ్యలోనే వదిలేస్తున్నారు. మరికొన్ని పురపాలికల్లో ప్రతిపాదనలు కూడా లేవు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరిస్తే నగర, పట్టణ వాసులకు

# మూడేళ్లైనా.. పునాదులకే పరిమితం

ముదిగుబ్బ, : శ్రీసత్యసాయి జిల్లాలో ప్రాథమిక ఆసుపత్రి భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు41, పట్టణ ఆరోగ్య కేంద్రాలు 18, కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు 7, ఏరియా ఆసుపత్రులు 2 ఉన్నాయి. వీటిలో చాలావరకు భవనాలు శిథిలావస్థకు చేరాయి. వర్షాలకు కారుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని తెదేపా ప్రభుత్వ హయాంలోనే నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారు. ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, పెనుకొండ నియోజకవర్గాల్లో ఆరు నూతన భవనాల నిర్మాణం, రెండు పీహెచ్‌సీలకు మరమ్మతులు చేపట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వం మారడం, బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు చేతులెత్తేశారు. మరోవైపు పాత భవనాల పెచ్చులు ఊడిపడటం, వర్షాలకు గదులు కారడం, పడకల కొరత, ఇరుకు గదులతో రోగులకు అవస్థలు తప్పడంలేదు. కొత్త భవనాలు మూడేళ్లయినా పునాది దశలోనే ఉన్నాయి. సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం మరమ్మతుకు రెండేళ్ల కిందట నాడు – నేడు కార్యక్రమం కింద రూ.44 లక్షలు కేటాయించారు. పైకప్పు మరమ్మతులు, సీసీ రోడ్డు, విద్యుత్తు పనులు పూర్తి చేశారు. వీటికి సంబంధించి బిల్లులు అందకపోవడంతో గతేడాది సెప్టెంబరులో గుత్తేదారు పనులను నిలిపివేశారు. ఫ్లోరింగ్, ఆర్చ్ నిర్మాణం, ల్యాబ్, మరుగుదొడ్ల మరమ్మతులు, రంగులు వేయాల్సి ఉంది. ఆసుపత్రిలో రోజుకు ఓపీ సంఖ్య 120 నుంచి 150 ఉంటోంది.



అరకొర మరమ్మతుల కారణంగా గోడలన్నీ అపరిశుభ్రంగా మారాయి. కనీస సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, మాత్రలు ఇచ్చే గది మినహా మిగిలినవన్నీ వర్షానికి కారుతున్నాయి. దీంతో 2019లో నూతన భవన నిర్మాణానికి రూ.1.88 కోట్లు మంజూరు చేశారు. గుత్తేదారులు పునాది నిర్మించి వదిలేయడంతో వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. ఇక్కడ రోజుకు 100 వరకు ఓపీ ఉంది. వర్షం వచ్చిన ప్రతిసారి రోగులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ముఖ హాజరు రద్దు చేయాలి : సిఐటియు

బిక్కవోలు:ముఖ హాజరును రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ డిమాండ్ చేశారు.బిక్కవోలులో సిఐటియు మండల అధ్యక్షులు బి.మార్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ముఖ హాజరును ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే కొన్ని శాఖల్లో ఇది అమల్లో ఉందన్నారు. ఈ విధానంలో అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వాటిని పరిష్కరించకుండానే, స్కీమ్ వర్కర్లు, చిరు ఉద్యోగులకు ముఖ హాజరు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బయోమెట్రిక్ విధానంలోనే అనేక సాంకేతిక సమస్యలు వచ్చాయని వాటిని సైతం పరిష్కరించలేని ప్రభుత్వం, ముఖ హాజరులో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరిస్తుందని ప్రశ్నించారు. అరకొర జీతాలతో కాలం వెలదీస్తున్న చిరు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చే కొత్త విధానాలతో మరింత నష్టపోతారన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ హాజరును విరమించుకోవాలని



కోరారు. కింది స్థాయిలో స్కీం వర్కర్లు, మున్సిపల్ కార్మికులు వంటి వారు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తాననే హామీని అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి టికె.వెంకటేశ్వరరావు, నాయకులు రాజకుమారి, పి.లక్ష్మి, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# చెడు అలవాట్లను దూరం చేయాలి : కలెక్టర్



రాజమహేంద్రవరం:పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని,వాటికి దూరంగా ఉంచే క్రమంలో చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) ద్వారా 'పిల్లల కోసం భద్రత, భద్రతా మాన్యువల్'పై శిక్షణ, కోట్పా చట్టం, జువెనైల్ అండ్ జస్టిస్ చట్టం–2015 నిబంధనలపై జిల్లా స్థాయి సంయుక్త కా ర్యాచరణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి అధికారులు నివేదికను సిద్ధం చేయాలన్నారు. మత్తు పదార్థాలు కలిగిన మందులు డాక్టర్ల సిఫార్స్ లేకుండా జరిపే విక్రయాలకు సంబంధించి జిల్లా మేజిస్ట్రేట్ ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించి, పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి మెడికల్ షాప్ వద్ద విధిగా సిసిటివి ఏర్పాటు చేయాలన్నారు. మద్యం విక్రయించే ప్రస్తుత దుకాణాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. స్కూల్ చెంత సిగరెట్లు అమ్మే షాపుల వివరాలను అందించాలన్నారు. షెడ్యూల్ చేయబడిన హెచ్ అండ్ ఎక్స్ ఔషధాలను విక్రయించే షాపుల్లో అమ్మకాలు డిజిటలైజేషన్ జరిగిందా లేదో తనిఖీ చేపట్టాలని సూచించారు. డి–అడిక్షన్ కౌన్సెలింగ్‌పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.

### 'గడపగడపకూ'లో సమస్యలన్నీ

# పరిష్కరిస్తాం :ఎమ్మెల్యే కుందురు



మార్కాపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో 7వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటి వద్దకు రావడం జరుగతోందన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు మీకు అర్హత ఉండీ సంక్షేమం అందకపోయినా చెప్పవచ్చన్నారు. సంక్షేమం రాని వారికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో నీటి సమస్య లేకుండా పనిచేశామన్నారు. రహదారులు, మురుగు కాలువలు ఒక్కొక్కటిగా నిర్మాణం చేపడుతున్నామ న్నారు. ఇటీవల నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.


# పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

తెనాలి : పంటలకు కనీస మద్దతు ధర కల్పించేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని, ఇందు కోసం చేసే పోరాటాల్లో అన్ని పార్టీలూ కలిసి రావాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ చైనా, అమెరికా, జపాన్ వంటి పలు దేశాలు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. అయితే ఇండియాలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందన్నారు. మరోవైపు కార్పొరేట్లకు రూ.11 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన కేంద్రం, రూ.4 లక్షల కోట్ల రైతుల రుణమాఫీకి సిద్ధమవడం లేదని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకపోవటంతో రైతుల నష్టాల పెరిగి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం పార్లమెంట్‌లో ఆమోదానికి ఢిల్లీ రైతు ఉద్యమం స్ఫూర్తితో సిద్ధం కావాలని, దీనికి అన్ని పార్టీలూ మద్దతివ్వాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నా శివశంకరరావు, కంచుమాటి అజరుకుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలపై చర్చించేందుకు ఈనెల 19న గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో తూకం,



తేమ పరిశీలించే పరికరాలు, పంట కొనుగోలుకు గోతాలు సమకూర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు కూలీ సంఘం నాయకులు బి.సాంబశివరావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఎ.భాస్కరరావు, సిపిఐ నాయకులు బి.కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎం.చిట్టిబాబు, పి.శివకుమార్, టిడిపి నాయకులు ఎం.రామరాజు, టి.శ్రీనివాసరావు మాట్లాడారు. రైతు సంఘం నాయకులు వి.సాంబశివరావు, కెవి సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, టి.బ్రహ్మేశ్వరరావు, అమ్మిరెడ్డి, ఎం.సాంబశివరావు, టి.వెంకటేశ్వర్లు, బాలస్వామి, కె.తారకేశ్వరరావు పాల్గొన్నారు. క్వింటాళ్ ధాన్యానికి రూ.3 వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని సమావేశం ఆమోదించగా 21 మందితో డెల్టా రైతుల ఐక్య కార్యాచరణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సౌర విద్యుత్తు కొండ దిగేనా ..?



విజయనగరం :విజయనగరం నగరపాలక సంస్థ అవసరాల కోసం ద్వారపూడి వద్ద ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సౌర విద్యుత్తు ప్లాంటు పునర్వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. రూ.4.64 కోట్లతో ఐదు ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్లాంటును 2017 జులై 9న అప్పటి కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. అప్పట్లో విజయనగరం పురపాలక సంఘంగా ఉండేది. దీని ఏర్పాటుకు అయిన ఖర్చు నాలుగు నుంచి ఐదేళ్లలో తిరిగి వచ్చేలా రూపొందించారు. నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్‌కు చెందిన సావిత్రి సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు. రోజుకు 4 వేల నుంచి 4500 యూనిట్లు ఉత్పత్తి అయ్యేలా లక్ష్యం నిర్దేశించారు. ద్వారపూడిలో ఊరికి దూరంగా కొండపై ఉండటంతో ప్లాంటుకు రక్షణ కరవైంది. తరచూ తీగలు చోరీకి గురవుతుండటంతో పాటు నిర్వహణ సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుదాఘాతం కారణంగా 2019 డిసెంబరు నుంచి తొమ్మిది నెలల పాటు ప్లాంటు పనిచేయలేదు. తర్వాత బాగు చేయడంతో నెల రోజులు అందుబాటులోకి రాగా.. ప్రస్తుతం మరమ్మతులకు గురైంది. ఫలితంగా నగరపాలక సంస్థ సౌర విద్యుత్తు అందుబాటులో లేక నెలకు రూ.10 లక్షల వరకు బిల్లులు కట్టాల్సి వస్తోంది. ప్రస్తుతం మరో చోటుకు ప్లాంటును మార్చాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గురువారం నగరపాలక కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, నెడ్‌క్యాప్ జిల్లా ప్రబంధకుడు ఎం.విజయకుమార్‌రాజు, ఈఈ శ్రీనివాసరావు, సర్వేయర్ సింహాచలం కేవీఎల్ పురంలో రెండు స్థలాలు, బాలాజీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ సమీపంలోని స్థలాన్ని పరిశీలించారు. ఇందుకు నాలుగు ఎకరాలు అవసరం కాగా.. ఒకేచోట అంత స్థలం అందుబాటులో లేకపోవడంతో రెండు చోట్ల ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం కొండపై సాంకేతికపరంగా ఎలాంటి సమస్య లేదు. అయితే తరచూ దొంగలు తీగలు కోస్తుండటంతో ఇన్వర్టర్లు కాలిపోయి నష్టం ఎక్కువగా వస్తోంది. నిర్వహణ కూడా కష్టం కావడంతో నగరపాలక సంస్థకు నెడ్ క్యాప్ అధికారులు కొన్ని సూచనలు చేశారు.

# మహిళా సాధికారతకు వయస్సు గండం



నల్గొండ :అతివలకు చేయూతనిచ్చి ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం పెట్టిన నిబంధనలే వారికి అడ్డంకిగా మారాయి. వేలాది మందికి శిక్షణ ఇచ్చిన జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో ఇప్పుడు శిక్షణ కార్యక్రమాలు లేకపోవడంతో బోసిపోతుంది. గతంలో నల్గొండ మహిళా ప్రాంగణంలో టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ తదితర కోర్సుల్లో శిక్షణ పొందిన వేలాది మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. అయితే.. ప్రస్తుతం 14 నుంచి 18 ఏళ్ల వయసు వారికి మాత్రమే శిక్షణ ఇవ్వాలనే నిబంధన కొత్తగా పెట్టడం అవరోధంగా మారింది. శిక్షణకు ప్రభుత్వం నిధులు కేటాయించినా.. బాలికలు , యువతులు ఆసక్తి చూపకపోవడంతో లక్ష్యం నీరుగారింది. వాస్తవానికి 18 ఏళ్ల వయస్సు పైబడిన మహిళలు ఆసక్తి చూపుతున్నా.. వారికి అర్హతలేకపోయింది. నల్గొండలోని మహిళా ప్రాంగణంలో కరోనా కంటే ముందు శిక్షణ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. ఆ తర్వాత ఏడాదికి ఒకటి రెండు బ్యాచ్‌లకు మాత్రమే శిక్షణ ఇచ్చారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి మే వరకు టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల్లో రెండు బ్యాచ్‌ల మాత్రమే శిక్షణ పొందాయి. గతంలో కార్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వగా.. ఇప్పుడు అదీ ఇవ్వట్లేదు. శిక్షణ సమయంలో మూడు నెలల పాటు ఉచిత వసతి కూడా కల్పిస్తారు. శిక్షణ పూర్తయ్యాక ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారు. వీటి ఆధారంగా చేసుకుని వృత్తి విద్యా కళాశాలల్లోనూ బోధనకు అవకాశం ఉంటుంది. సఖీ నుంచి సాధారణ అవగాహన, న్యాయ సంబంధిత విషయాలపై కూడా అవగాహన కార్యక్రమాలతో పాటు కరాటే తరగతులు నిర్వహించావి. వీటికి స్పందన సరిగా లేకపోవడంతో శిక్షణ కార్యక్రమాలు నిలిచిపోయాయి. జిల్లా స్థాయిలో భోజన, వసతి సదుపాయంతో ఇస్తున్న శిక్షణకు అభ్యర్థులు ఆసక్తి చూపకపోవడంతో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను ఈ ఏడాది మండలాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. డేస్కాలర్ పద్ధతిలో ఇచ్చే ఈ శిక్షణను జిల్లాలో మునుగోడు, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నకిరేకల్, నల్గొండ, నాంపల్లి మండలాలు ఎంపికయ్యాయి. అక్కడ శిక్షణ ఇచ్చేందుకు తగిన చర్యలు చేపట్టనున్నారు. అయితే.. 18ఏళ్ల వయస్సు లోపు అనే నిబంధనను సవరిస్తే చాలా మంది ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మెట్ల బావికి పర్యాటక శోభ



భువనగిరి,: ప్రాచీన ప్రాశస్త్యం గల రాయగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మెట్ల బావికి పూర్వ వైభవం తెచ్చే పనులు చురుగ్గా సాగుతున్నాయి. వారసత్వ సంపదను త్వరలో పర్యాటకులకు అందుబాటు లోకి తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ మొదలెట్టింది. కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో రూ.33 లక్షల అంచనా వ్యయంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు చకచకా జరుగుతున్నాయి. యాదాద్రికి కేవలం ఐదు కి.మీ దూరంలో ఉంది. 600 సంవత్సరాల క్రితం అద్భుత కట్టడాలతో నిర్మితమైన ఈ ప్రాచీన దేవాలయం భువనగిరి మండలం రాయగిరి రైల్వే స్టేషన్ సమీపంలో ఉంది. రైల్వే ట్రాక్‌కు ఒక వైపు గుట్టపైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, మరో పక్కన యాదాద్రి వైపు బావి (కోనేరు) చతురస్ర ఆకారంలో ఉంది. పైన మంటపం ఉంది. దేవాలయానికి చెందిన సుమారు 10 ఎకరాల భూమి కూడా ఉంది. కాకతీయులు, రెడ్డిరాజుల కాలంలో ఈ ఆలయం నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ప్రతి యేటా ఫిబ్రవరి మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఆ బావిలోనే స్వామి వారికి చక్రతీర్థం జరుపుతారు. బ్రహ్మోత్సవాల సమయంలో తప్ప పట్టించుకోరు. దేవుని భూమి ఉన్నప్పటికీ ఏళ్ల తరబడి ఆలయ నిరాధరణకు గురైంది. అప్పటి చక్కటి కళా వైభవంతో శిలలతో ఆకర్షణీయంగా చతురస్ర ఆకారంలో మెట్ల బావిని నిర్మించారు. స్వామి వారి చక్రతీర్థం అక్కడే నిర్వహిస్తారు. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో క్రమంగా శిథిలావస్థకు చేరుకుంది. ఆలయ కమిటీ సభ్యులు పట్టించుకుని బ్రహ్మోత్సవాల సమయంలో సున్నం, రంగులు మాత్రం వేయిస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహకారం లభించలేదు. ఆలయ అభివృద్ధి, పరిరక్షణకు చర్యలు తీసుకోలేదు. మున్సిపల్ కమిషనర్ చొరవతో ఈ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి మెట్ల బావిని పర్యాటకంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ మేరకు రూ.33 లక్షలతో పనులు చేపట్టారు. ఫిబ్రవరి 4 నుంచి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతుండటంతో మెట్లబావి పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. చౌటుప్పల్ పైలాన్ పనులు చేపట్టిన సంస్థకే ఈ పనులను అప్పగించారు. బావిలో పూడిక తీత, కొత్తగా బోరు వేయించడం, గోడలు, మంటపాలు సుందరీకరణ, మంటపానికి రంగులు వేసే పనులు జరుగుతున్నాయి. పది ఎకరాల ఖాళీ ప్రదేశం చుట్టూ మొక్కలు నాటడం, నడక దారి, మంచినీటి సదుపాయం, వాష్ రూంలు, రెండు హైమాస్ట్ లైట్లు, వీధి దీపాల ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యే నాటికి పూడికతీత, రంగులు వేయడం, వీధి దీపాల పనులు పూర్తవుతాయని చెప్పారు. మిగిలిన పనులు 10 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. చారిత్రాత్మక కట్టడాల పూర్వవైభవం తెచ్చేందుకు ఇదే సరైన సమయం అంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. మెట్లబావి సుందరీకరణ పనులు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఫొటోతో సహా ట్వీట్‌కు మంత్రి స్పందిస్తూ తిరిగి ట్వీట్ చేశారు.

# ప్రమాద కూడళ్లు



పాల్వంచ : పాల్వంచ: దమ్మపేట కూడలి, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, నట్రాజ్ సెంటర్, కేటీపీఎస్ సీ కాలనీ రోడ్. కొత్తగూడెం: గణేశ్ టెంపుల్ ఏరియా, రైతుబజార్, రైల్వేస్టేషన్ వద్ద, సూపర్‌మార్కెట్, పోస్టాఫీస్ కూడలి, ఇల్లెందు క్రాస్‌రోడ్, రేగళ్ల క్రాస్‌రోడ్. ఇల్లెందు: కరెంట్ ఆఫీస్‌రోడ్, జేకేనగర్, కారేపల్లిరోడ్, గుండాల రోడ్డు కూడలి. భద్రాచలం: అంబేద్కర్ కూడలి, ఐటీడీఏ పీవో రోడ్డు, రాజుపేట్ వద్ద. లిమణుగూరు: టీడీపీ సెంటర్, శివలింగాపురంరోడ్, బస్టాండ్, డిపో వద్ద. మధిర: రైల్వేస్టేషన్ రోడ్, మార్కెట్ రోడ్, మధిర–తిరువూరు రోడ్. సత్తుపల్లి: బస్టాండ్ సెంటర్, వేంసూర్ రోడ్, దమ్మపేటరోడ్, కిష్టారంవద్ద వై–జంక్షన్. ఖమ్మం: శ్రీశ్రీ సర్కిల్, బైపాస్ రోడ్, ఇల్లెందు క్రాస్‌రోడ్, పాతబస్టాండ్, పల్లిపాడు రోడ్, కోదాడ క్రాస్‌రోడ్, వరంగల్ క్రాస్‌రోడ్. సింగిల్, రెండు వరుసల రహదారులు, హైవేలపై ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, లారీలు యూటర్న్ తీసుకునే సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతం మళ్లేందుకు అనువుగా ఉందా? లేదా? ఏవైనా స్తంభాలు, దిమ్మెలు, కల్వర్టులు, ఇతర నిర్మాణాలతో ఇబ్బంది ఉందా? ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయా? అనేది చూసుకోవాలి. యూటర్న్ తీసుకునేందుకు 100–200 మీటర్ల ముందు నుంచే ఎడమ లేదా కుడి వైపు సిగ్నల్(ఇండికేటర్) వేయాలి. వేగం తగ్గించాలి. కొందరు సిగ్నల్ వేయకుండా ఓవర్‌టేక్ చేస్తూ వాహనాలను ఢీకొంటున్నారు. రోడ్డు అవతల వైపు వచ్చే వాహనదారులను గమనించకపోవడం సమస్యగా మారింది. సిగ్నల్ జంప్‌తో కూడళ్లలో ప్రమాదాలు జరిగి ఏటా వందలాది మంది క్షతగాత్రులవుతున్నారు. జాతీయ రహదారులపై ద్విచక్రవాహనదారులు ఎక్కడపడితే అక్కడ యూటర్న్ తీసుకోవడం సమస్యగా మారింది. సర్వీస్ రోడ్లు ప్రధాన రహదారికి అనుసంధామైన అతివేగం, రాంగ్‌రూట్ ప్రయాణాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. తనిఖీలను తప్పించుకునే హడావిడిలో అకస్మాత్తుగా వాహనాలను మళ్లించి ప్రమాదాల పాలవుతున్నారు. రోడ్డు భద్రతపై వాహనదారులు కనీస అవగాహనతో మెలిగితేనే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకుంటారని పోలీసు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనల విషయంలో వాహనచోదకులు తమకు అంతా తెలుసన్నట్లుగా వ్యవహరిస్తు న్నారు. కేవలం వాహనం నడపడం వస్తే చాలదు. జంక్షన్ల వద్ద, ట్రాఫిక్‌లో చక్కగా నియంత్రించగలగాలి. యూటర్న్ తీసుకునేప్పుడు సిగ్నల్ ఇస్తూ వేగం తగ్గించాలి. వెళ్లాలనుకుంటున్న రోడ్డులో వాహనాల వేగాన్ని కచ్చితంగా అంచనా వేయగలగాలి. రోడ్డు భద్రతపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ చైతన్యంతో మెలగాలి.

# పద్మశాలీల ఐక్యత చాటాలి

జగిత్యాల:రానున్న ఎన్నికల్లో పద్మశాలీల ఐక్యత చాటాలని అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. రాజీనామా చేసిన జగిత్యాల పురపాలక ఛైర్‌పర్సన్ బోగ శ్రావణికి మద్దతుగా జిల్లా కేంద్రంలో సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగడిబజార్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన బడుగు బలహీనవర్గాలకు చెందిన మహిళా ప్రజాప్రతినిధి బోగ శ్రావణిపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అహంకార పూరితంగా పెత్తనం చెలాయించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. శ్రావణికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఎమ్మెల్యే తీరును ఖండించారు. అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బోగ శ్రావణి ఇంటికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడు గోసిక యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్,




శ్రీనివాస్, గడ్డం జగన్నాథం, మచ్చ ప్రభాకర్, ఆశమ్మ, వేముల రామ్మూర్తి, మెతుకు సత్యం, చిలుక రమణ తదితరులు పాల్గొన్నారు. బోగ శ్రావణికి వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ మద్దతు ప్రకటించింది. ఆర్గనైజేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ అమెరికా న్యూజెర్సీకి చెందిన అంజన్‌కర్నాటి, వ్యవస్థాపకుడు టోరంటో కెనాడకు చెందిన రమేష్ మానకుంట్ల ఒక ప్రకటన చేసి సంఘీభావం తెలిపారు.

# నష్టాల పేరుతో పేదలపై భారం

**- శాసనమండలి సభ్యుడు టి.జీవన్‌రెడ్డి**



జగిత్యాల,: విద్యుత్తు సంస్థల నష్టాల పేరుతో పేదలపై భారం మోపుతున్నారని మాజీ మంత్రి, శాసనమండలి సభ్యుడు టి.జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో 500 యూనిట్లకుపైగా వినియోగించే వినియోగదారులపై అదనంగా ఏసీడీ ఛార్జీలు వసూలు చేసేవారని ప్రస్తుతం నష్టాల ఊబిలో కూరుకుపోతున్న విద్యుత్తు పంపిణీ సంస్థలను గట్టెక్కించేందుకు దళితులు, మైనార్టీలు, బలహీనవర్గాల చెందిన పేదలపై ఏసీడీ ఛార్జీలు విధిస్తున్నారన్నారు. బొగ్గు లభించే ప్రాంతంలో విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిబంధన ఉన్నప్పటికి రామగుండం, కొత్తగూడెంలో ఏర్పాటు చేయకుండా యాదాద్రిలో ఏర్పాటు చేసి ప్రజలపై రూ.40 వేల కోట్ల భారం మోపారని దుయ్యబట్టారు. ఏసీడీ ఛార్జీల భారాన్ని నిరసిస్తూ ఈనెల 31న విద్యుత్తు సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేపట్టనున్నట్లు జీవన్‌రెడ్డి చెప్పారు. జడ్పీ మాజీ ఛైర్మన్, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మన్‌కుమార్, మాజీ పురపాలక ఛైర్మన్ గిరినాగభూషణం, పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కొత్త మోహన్, నందయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి, దుర్గయ్య, మన్సూర్, బీర్‌పూర్ ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మన్‌రావు, చాంద్‌పాషా, మధు, నేహాల్, శ్రీనివాస్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. శాసనసభ ఎన్నికలు ముందుగా వస్తున్నందున జగిత్యాల నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని జమిలి ఎన్నికలు వస్తే పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకోవాల్సిందేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని దేశంలో రాహుల్ గాంధీ జోడోయాత్రకు అనూహ్య స్పందన లభించిందన్నారు. యాత్రకు సంఘీభావంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న హాత్‌సేహాత్ జోడో యాత్రతో రాష్ట్రంలో భారీ మార్పులు చోటు చేసుకుంటాయని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం తథ్యమని జీవన్‌రెడ్డి అన్నారు.

# మానేరులో ఇసుక మాఫియా జోరు

కరీంనగర్ :మానేరు నుంచి అడ్డూ అదుపు లేకుండా యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారు. రేయింబవళ్లు అనే తేడా లేకుండా బొమ్మకల్, చేగుర్తి, దుర్శేడు, ఇరుకుల్ల గ్రామ శివారు ప్రాంతాల్లో వాగు నుంచి వందలాది ట్రాక్టర్లలో నగరానికి అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి వేళల్లో శబ్దానికి నిద్రపట్టడంలేదని పలువురు గ్రామస్థులు 100కు డయల్ చేసినా, చర్యలు నామమాత్రంగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. వేగంగా నడిపించడంతో రాత్రి రోడ్డుపైకి రావడానికి జనాలు జంకుతున్నారు. తక్కువ వేతనానికి అందుబాటులో ఉండటంతో ఎక్కువ శాతం మైనర్లే డ్రైవర్ల అవతారమెత్తుతున్నారు. బొమ్మకల్ గ్రామ శివారులో వాగులో నుంచి ట్రాక్టర్లు బయటకు రావటం కష్టంగా ఉందని, ఏకంగా వాటిలో ఇటుకను తరలించి, వాగులో బాటలు వేసుకొని యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా యంత్రాంగం ఏం చేస్తోందని ప్రజలు విస్తుపోతున్నారు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు రాత్రి నడిపే వారిలో ఎక్కువ శాతం మంది మద్యం తాగి నడుపుతున్నారు. మైనర్లకు మద్యం ఎర చూపి వారిని చోదకులుగా ఎంచుకొని దందా కొనసాగిస్తున్నారు. రాత్రి అయితే నిఘా తక్కువగా ఉంటుంది. ఆ సమయం అనుకూలంగా భావించి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. వాగు నుంచి బొమ్మకల్ ఇళ్ల మధ్య నుంచి కరీంనగర్ రావాల్సి ఉంటుంది. రాత్రి అయిందంటే వాహనాల మోత మొదలవుతోంది. రహదారికి ఇరువైపులా ఇళ్ల వారు శబ్దంతో నిద్రకు దూరమవుతున్నారు. గ్రామంలోని పలువురు యువకులు, వృద్ధులు 100కు డయల్ చేసి ఫిర్యాదు చేస్తే బ్లూకోల్ట్స్ కానిస్టేబుళ్లు వచ్చి అదుపులోకి తీసుకోవాలి. కానీ అలా జరగడం లేదు. ఉన్నతాధికారుల నుంచి సమాచారం అందగానే పోలీసులు గ్రామంలోకి వస్తారు. వారు రాగానే యజమానులకు సమాచారం అందుతోంది. అప్రమత్తమై ఎక్కడికక్కడ వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేస్తారు. పోలీసులు



వెళ్లిపోయారనే సమాచారం అందగానే తిరిగి ప్రారంభిస్తారు. బొమ్మకల్ గ్రామ శివారులోని మానేరు ఇసుక కోసం రీచ్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. కానీ అధికారులు ఆ గ్రామ శివారులోని వాగులో రీచ్‌ను ఏర్పాటు చేయడం లేదు. ఇలా పరోక్షంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. బొమ్మకల్, దుర్శేడు, చేగుర్తి, ఇరుకుల్ల గ్రామాల్లో సుమారు వెయ్యి ట్రాక్టర్ల వరకు ఉన్నాయి. వీటి ద్వారా యజమానులు కరీంనగర్ పట్టణానికి, చొప్పదండి తదితర ప్రాంతాలకు తరలించి ఒక్కో ట్రిప్పునకు రూ.3,000 వరకు ఇంటి నిర్మాణ యజమానుల నుంచి వసూలు చేస్తున్నారు. ఒక్కో రోజు ఒక్కో వాహనంలో నాలుగు ట్రిప్పులు తరలిస్తుంటారు. ఒకో ట్రిప్పు ధర రూ.3000 చొప్పున నిత్యం రూ.12 వేల వరకు సంపాదిస్తున్నారు. డీజిల్, డ్రైవర్ జీతం, భత్యం సగానికి సగం తీసినా నిత్యం రూ.6000 వరకు అక్రమార్జన లభిస్తోంది. వాగు సమీపంలో జేసీబీ పెట్టి కందకాలు తవ్వించాం. అయినా వాటిని రాత్రి వేళ పూడ్చివేశారు. రోజుకు ఐదు, ఆరు ట్రాక్టర్లను పట్టుకుంటున్నాం. జనవరిలోనే టాస్క్‌ఫోర్స్ పోలీసులు 12 ట్రాక్టర్లు పట్టారు. పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తేనే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

# ఇంటి వద్ద ప్రసవాలు ఆందోళనకరం

**కొన్ని ఉత్తర భారత రాష్ట్రాలు, ఈశాన్యంలో ఇంటి వద్ద డెలివరీలు**

**వీటిలో అధికం పాలిత రాష్ట్రాలే-జాతీయ సగటు కంటే అధికం**

**కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం-ఆందోళన కలిగిస్తును పరిస్థితులు : నిపుణులు**



న్యూఢిల్లీ : దేశంలో ప్రసవాలు కొన్ని రాష్ట్రాల్లో సాఫీగా ఉంటే.. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మాత్రం ఆందోళనకరంగా మారాయి. దేశవ్యాప్తంగా 2021–22 ఏడాదికి గానూ అనేక రాష్ట్రాల్లో సంస్థాగత ప్రసవాలు (ఆస్పత్రులలో జరిగే డెలివరీలు–ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు) పెరుగుదలను నమోదు చేశాయి. కానీ, బిజెపి పాలిత రాష్ట్రాల్లో మాత్రం ఈ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈశాన్యంతో పాటు ఉత్తర భారత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీలో ఇప్పటికీ ఇంటి వద్ద ప్రసవాలు జరుగుతున్నాయి. ఈ సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉండటం గమనార్హం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారంలో ఈ విషయం వెల్లడైంది. దీనిపై ఆరోగ్య నిపుణులు సైతం ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సమాచారం ప్రకారం.. తెలంగాణ, తమిళనాడు, గోవాలతో పాటు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, లక్షద్వీప్ లు వంద శాతం సంస్థాగత డెలివరీలను నమోదు చేశాయి. కేరళ, ఆంధ్రప్రదేశ్, సిక్కిం, పంజాబ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాలలో జననాలు ఆస్పత్రుల్లోనే నమోదయ్యాయి. సంస్థాగత డెలివరీలలో జాతీయ సగటు 95.5 శాతంగా ఉన్నది. ఇక మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, బీహార్, ఉత్తరాఖండ్, మిజోరాం, అసోం, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ వంటి 13 రాష్ట్రాలలో ఇంటి వద్ద జరిగే ప్రసవాలు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు చేయడం ఆందోళనను కలిగిస్తున్నది. వీటిలో చాలా వరకూ బిజెపి పాలిత రాష్ట్రాలే కావడం గమనార్హం. ఇంటి వద్ద జరిగే ప్రసవాల జాతీయ సగటు 4.5 శాతంగా ఉన్నది. ఇంటి వద్ద జరిగే ప్రసవాలు అత్యధికంగా మేఘాలయలో 42.8 శాతంగా ఉన్నాయి.

ఆ తర్వాతి స్థానాల్లో నాగాలాండ్ (21.7 శాతం), మణిపూర్ (19.4 శాతం), బీహార్ (13.3 శాతం), ఉత్తరాఖండ్ (11.5 శాతం), మిజోరాం (12.8 శాతం), అసోం (8.7 శాతం), హిమాచల్‌ప్రదేశ్ (7.3 శాతం), త్రిపుర (5.4 శాతం), జమ్మూకాశ్మీర్ (5.1 శాతం), ఢిల్లీ (4.7 శాతం) లు ఉన్నాయి. 2020–21 ఏడాదికి గానూ భారత్‌లో మొత్తం 10,67,470 ప్రసవాలు ఇండ్ల వద్ద జరిగాయి. 2021–22 ఏడాదిలో అది 9,22,637గా ఉన్నది. ప్రసూతి మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్)ను తగ్గించడానికి సంస్థాగత ప్రసవాలు కీలకమని నిపుణులు చెప్పారు. అయితే, మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఆస్పత్రి సదుపాయాలు లేకపోవడం కారణంగా ఇంటి వద్ద ప్రసవాలు ఇంకా జరుగుతున్నాయని తెలిపారు.

# చూస్తే చిల్లరే.. లెక్కేస్తే లక్షలే!

**వంట గ్యాస్ సిలిండర్‌పై**

**రూ.30 నుంచి 50 వరకు బాదుడు**

ఉట్నూరు:ఉమ్మడి జిల్లాలో వంట గ్యాస్ సిలిండరు ధరపై అదనపు రుసుం వసూలు చేస్తూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. అడిగితే మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోమని సిలిండర్ ఇచ్చేది లేదని తెగేసి చెబుతూ భయపెడుతున్నారు. రూ.30 నుంచి రూ.60 వరకు అందినకాడికి దండుకుంటున్నారు. గ్రామానికి సరఫరా చేశాం.. ధరలు పెరిగాయంటూ బుకాయిస్తున్నారు. ఈ వసూళ్లు చిల్లరగా కనిపించినా ప్రతి నెలా లక్షల్లో ఉంటుంది. అక్రమ వసూళ్ల దందా ఎప్పటినుంచో సాగుతున్నా పౌరసరఫరాలశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇంటికి, గ్రామానికి తీసుకొచ్చే ఏజెన్సీ సిబ్బంది మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయవద్దని బిల్లులపై ఉన్న ధరకు అదనంగా చెల్లించవద్దని ఏజెన్సీ ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సిలిండరు డెలివరీ పరిధి అయిదు కిలో మీటర్ల లోపు ఉచితమేనని, పైసా కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదంటున్నారు. అయిదు నుంచి 30 కిలో మీటర్ల లోపు సరఫరా రుసుము రూ.10 చెల్లించాలని, అంతకుమించి ఉంటే రూ.20 వరకు వినియోగదారుడి వద్ద సరఫరా రుసుము వసూలు చేయవచ్చు. గ్యాస్ బండను తూకం వేసి, లీకేజీ లేకుండా ఇవ్వాలి. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. గోదాం నుంచి వినియోగదారుడి ఇంటి వరకు సిలిండరును చేర్చి, ఖాళీ సిలిండరును గోదాంలో చేర్చేందుకు ప్రతి ఏజెన్సీకి సదరు కంపెనీలు రవాణా ఛార్జీలు చెల్లిస్తాయి. ఆ మొత్తాన్ని సిబ్బందికి ఇచ్చి, ఎమ్మార్పీకే సిలిండర్లను సరఫరా చేయాల్సిన బాధ్యత ఆయా ఏజెన్సీలదే. అయితే కంపెనీలిచ్చిన రవాణా ఛార్జీలను ఏజెన్సీలు వాడేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. తమకు జీతం ఇవ్వడం లేదని, వినియోగదారుల నుంచే వసూలు చేసుకోవాలంటున్నారని కొంతమంది సిబ్బంది తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 64 ఏజెన్సీలు ఉన్నాయి. సాధారణ, సీఎస్ఆర్, దీపం కలిపి మొత్తం 7.5 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో ప్రతి నెల సిలిండర్ తీసుకుంటున్న వారు 4 లక్షలు అనుకుంటే.. వారి నుంచి రూ.20 చొప్పున వసూలు చేసినా రూ.80 లక్షలు వినియోగదారులు నష్టపోయినట్లే. రూ.30 చొప్పున తీసుకుంటే రూ.1.20 కోట్లు, రూ.40 చొప్పున 1.60 కోట్లు, రూ.50 చొప్పున అయితే రూ.2 కోట్లు చెల్లిస్తున్నట్లే.



# సర్కారు బడుల్లో సౌర వెలుగులు

**నిర్మల్ జిల్లాలో 31పాఠశాలల ఎంపిక**
**సోలార్ ప్యానెల్ ద్వారా విద్యుదుత్పత్తి**
**'మన ఊరు-మన బడి'లో భాగంగా ఏర్పాటు**



నిర్మల్: రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో సౌర విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకురానున్నది. 'మన ఊరు-మన బడి' కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం.. తాజాగా ఎంపిక చేసిన పాఠశాలల్లో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించనున్నది. దీంతో పాఠశాలలపై కరెంట్ బిల్లులు చెల్లించే భారం తొలగనున్నది. పాఠశాలల విద్యుత్ అవసరాలు తీరగా.. అదనంగా సౌర విద్యుత్ ఉత్పత్తి అయితే, దానిని విద్యుత్ సంస్థలకు విక్రయించే అవకాశం ఉంటుంది. నెట్ మీటరింగ్ విధానం ద్వారా ఇది సాధ్యమవుతుందని చెబుతున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 19 మండలాల పరిధిలో 117 ఉన్నత పాఠశాలలున్నాయి. ప్రస్తుతం 16 మండలాల్లోని 31 పాఠశాలలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. మిగతా పాఠశాలల్లో త్వరలోనే సౌర విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయి. సర్వే అనంతరం ఆయా పాఠశాలలపై సౌర విద్యుత్ పలకలు, ఇతర పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అనంతరం నెట్ మీటర్లను బిగించి నేరుగా ట్రాన్స్‌కో గ్రిడ్‌కు అనుసంధానిస్తారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 31 ప్రభుత్వ పాఠశాలల్లో రెండు నుంచి నాలుగు కిలో వాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో పాఠశాల విద్యుత్ అవసరాలు తీరగా, మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రికార్డు చేసి విక్రయించే సదుపాయం కలుగనున్నది. నిర్మల్ జిల్లాలోని 31 ప్రభుత్వ పాఠశాలల్లో సౌర విద్యుత్ కాంతులు విరజిమ్మనున్నాయి. బాసర మండల కేంద్రంలో రెండు, భైంసా మండలంలోని దేగాంతో పాటు భైంసా పట్టణంలోని వార్డు నం.4, 14, 17లలో ఉన్న పాఠశాలల్లో ఈ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నారు. దిలావర్‌పూర్‌లో ఒకటి, కడెం మండలంలోని లింగాపూర్, ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్, ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్‌లో ఉన్న ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కుభీర్ పాఠశాల, కుంటాల మండలంలోని లింబా(కే), లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్, లక్ష్మణచాంద, లోకేశ్వరం, మామడ మండలంలోని కొరిటికల్, పొన్కల్, మామడ పాఠశాలల్లో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్, ముథోల్, నర్సాపూర్ (జీ) మండల కేంద్రంలో ఉన్న పాఠశాలతో పాటు నిర్మల్ పట్టణంలోని వార్డు నం.14, 18, 29లోని పాఠశాలల్లో, 24వ వార్డులో ఉన్న రెండు పాఠశాలల్లోనూ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, పొన్కూర్, సోన్ మండలంలోని న్యూ వెల్మల్, సోన్, తానూర్ మండలంలోని భోసి, తానూర్ పాఠశాలలను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల పైకప్పు సువిశాలంగా ఉండడంతో సోలార్ విద్యుత్ పలకల ఏర్పాటుకు ఎంతో అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ కారణంగానే ఆయా పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ఈ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నారు. పభుత్వ పాఠశాలలను విద్యుత్ బిల్లుల భారం నుంచి కాపాడేందుకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా జరిగే అవకాశం ఉంటుంది. దీని ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, టీ-శాట్ ద్వారా జరిగే బోధనకు ఎలాంటి అంతరాయం కలుగవు. తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి కోసం ఫ్యాన్లను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు మంచి వాతావరణంలో చదువులను కొనసాగించే వెసులుబాటు కలుగుతుంది.

# అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు



మంచిర్యాల : అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, గుండా రాజకీయాలకు భయపడనని పెద్దపల్లి ఎంపీ వెంక టేశ్‌నేత అన్నారు. మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని హమాలీవాడలో రూ. 2.80 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో వినాయక గుడి నుంచి గాంధీనగర్ వరకు, రూ.5.85 కోట్లతో భాగ్యలక్ష్మి చికెన్ సెం టర్ నుంచి తిలక్‌నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్ పూదరి సునీత పేరును శంఖుస్థాపన బోర్డుపై పెట్టలేదని, అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఆ పార్టీ కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే స్పం దించి అధికారులతో మాట్లాడి ప్రొటోకాల్ పాటించాలని సూచించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మంచిర్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ చాలా ఏళ్ల క్రితం నుంచి హమాలీవాడ రోడ్డును విస్తరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారని, అందుకే అండర్‌బ్రిడ్జి నిర్మాణం పూర్తవ్వగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముఖేశ్‌గౌ డ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర, కౌన్సిలర్లు నల్ల శంకర్, పోరెడ్డి రాజు, హరికృష్ణ, గాదె సత్యం, బోరిగం శ్రీ నివాస్, అంకం నరేశ్, శ్రీరాముల సుజాత, మోతె సుజాత, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సూచించారు. మండలంలోని చింతపెల్లి గ్రా మంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం కంటి పరీక్షలు చేసుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఎంపీపీ గడ్డం శ్రీ నివాస్, వైస్ ఎంపీపీ అనిల్, మాజీ వైస్ ఎం పీపీ ఆకుల రాజేందర్, సర్పంచ్ అక్కల దేవేంద్ర, ఉపసర్పంచ్ అక్కల తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు చుంచు చందు, మధుకర్, మల్లేశ్, రవి, శేఖర్, నరేశ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభు త్వం కృషి చేస్తున్నదని పెద్దపెల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీకాంతాపూర్ గ్రా మంలో తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖ నిధులు రూ.22.50 లక్షలతో నిర్మించనున్న శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో ఎంపీ పీ గడ్డం శ్రీనివాస్, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్‌రావు, మంచిర్యాల ఏఎంసీ చైర్మన్ పల్లె భూమేశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చుంచు శ్రీనివాస్, బండారి వెంకటేశ్, వైస్ ఎంపీపీ అనిల్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, స్థానిక సర్పంచ్ బాదినేని సత్యావతి, ఆలయ కమిటీ చైర్మన్ జాబు కాంతారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా జాతీయ రహదారి పనులు




చేర్యాల:సూర్యాపేట-సిరిసిల్ల అనుసంధాన జాతీయ రహదారి 365(బీ)లో అంతర్భాగమైన దుద్దెడ క్రాస్ రోడ్డు నుంచి చేర్యాల మీదుగా జనగామ వరకు రహదారి విస్తరణతో భారీ వృక్షాలు నేలకొరుగుతున్నాయి. ఐదేళ్ల నిర్వహణ వ్యయంతో కలుపుకొని రూ.423.48 కోట్లతో చేపట్టిన పనులు ఊపందుకున్నాయి. నెల రోజుల క్రితమే ప్రారంభమైనప్పటికీ మొదట నిర్వహించిన రహదారి సర్వేకు చాలా రోజులు పట్టింది. ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించే పనిలో ఉన్నారు. దుద్దెడ కూడలి నుంచి జనగామ వరకు 45.57 కిలోమీటర్ల రహదారిపై భూసేకరణ ప్రాంతాలు మినహా అంతటా పనులు సాగుతున్నాయి. ఈ రహదారి విస్తరణకు ఆటంకంగా ఉన్న మొత్తం 625 చెట్లను గుర్తించారు. ఇక సిద్దిపేట జిల్లా పరిధి (దుద్దెడ చౌరస్తా నుంచి జనగామ జిల్లా వీఎస్ఆర్‌నగర్ శివారు) వరకు 17 కిలోమీటర్ల దూరంలో 341 వృక్షాలున్నాయి. వాటిని గుర్తించిన అధికారులు గుర్తులు పెట్టారు. వారం రోజులుగా చెట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు పాతికేళ్లకు పూర్వం నాటిన మొక్కలు.. భారీ వృక్షాలుగా ఎదిగాయి. ఇన్నాళ్లూ రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన ఈ చెట్లు ప్రయాణికులకు చల్లటి నీడను అందించాయి. వేలాది పక్షులకు, తేనెటీగలకు ఆశ్రయమిచ్చాయి. చేర్యాల శివారులో వృక్షాలు తొలగించడంతో దారి బోసిపోతోంది. ఈ విషయమై జాతీయ రహదారుల ఏఈ చేతన్ మాట్లాడుతూ.. నిబంధనల మేరకే చెట్ల తొలగింపు చేస్తున్నట్లు చెప్పారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు తొలగిస్తే రెండు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సిద్దిపేట-హుస్నాబాద్-ఎల్కతుర్తి వరకు చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న రహదారి వెడల్పు పనుల్లో వేలాది వృక్షాలను తొలగిస్తున్నారు. ఇటీవల హరితహారంలో భాగంగా నాటిన మొక్కలతోపాటు ఐదారు దశాబ్దాల క్రితం వృక్షాలపైనా వేటు పడుతోంది. ఈ మార్గంలో దాదాపు 63 కి.మీ దూరంలో ఉన్న రహదారికి ఇరువైపుల 2327 చెట్లు ఉన్నాయి. వీటిని తొలగించడానికి అటవీశాఖ అనుమతులు పొందారు. గుత్తేదారు వాటిని నరికివేస్తూ అక్కడ నుంచి తొలగిస్తున్నారు. నెల రోజులుగా తొలగింపు పనులు మొదలయ్యాయి. ప్రస్తుతం ఉన్న రహదారికి రెండు వైపులా 50 అడుగుల దూరం వరకు ఉన్న వాటిని తొలగిస్తున్నారు. అనుమతులతోనే తొలగింపు పనులు జరుగుతున్నాయని.. ఇందుకు సంబంధించి సుమారు రూ.25 లక్షలు కంపెనీ గుత్తేదారు చెల్లించారని జాతీయ రహదారి విభాగం ఏఈ అనురాగ్ చెప్పారు. నిర్మాణం పూర్తయ్యాక రెండు వైపులా మొక్కలు నాటి మూడేళ్ల పాటు గుత్తేదారు సంరక్షిస్తారని తెలిపారు.

# విద్యుత్తు కోత.. రైతన్న వెత



మహబూబ్‌నగర్:పాలమూరు జిల్లాల రైతులను త్రీఫేజ్ కరెంట్ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రతి రోజు 12 గంటలకుపైగానే వ్యవసాయానికి అందిస్తున్న విద్యుత్తును నిలిపేస్తుండటంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతోంది. విద్యుత్తు సరఫరా ఎప్పుడుంటుందో? ఉండదో? తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 5.44 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఈ యాసంగిలో మొత్తం 6.18 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అధికారుల అంచనా. అందులో 3 లక్షల ఎకరాలు వరి వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా సరిగా లేకపోవడంతో రైతులు పంట వేయాలా? లేదా? అన్న సంశయంలో ఉన్నారు. గతేడాది యాసంగికి ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చింది. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని సాగుకు సిద్ధమైన కర్షకులకు ఇబ్బందులు తప్పడంలేదు. కోయిలసాగర్, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మిగతా ప్రాంతాల రైతులకు బోర్లే ఆధారం. వీటి ద్వారా నీటిని పంటలకు అందించాలంటే త్రీఫేజ్ విద్యుత్తు తప్పనిసరి. అదీ కూడా ఓ సమయానికి ఇస్తే రైతులు సాగు కోసం ఏర్పాట్లు చేసుకునేవారు. ఒక్కో జిల్లాలో ఒక్కో సమయంలో త్రీఫేజ్ విద్యుత్తు నిలిపేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో ఫీడర్‌ను బట్టి త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే సమయాల్లో మార్పులు చేస్తున్నారు. ప్రతి రోజు 12 గంటలకుపైగానే కరెంట్‌ను ఆపేస్తున్నారు. కరెంట్ ఇస్తున్న సమయంలోనూ తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. హన్వాడ మండలం ఏనెమీదితండాకు చెందిన రైతు శంకరయ్య తనకున్న ఎకరా 30 గుంటల భూమిలో వివిధ పంటలు వేశారు. ఎకరా స్థలంలో వరి వేయగా మిగతా స్థలంలో మిరప, కూరగాయాలు సాగు చేస్తున్నారు. ఉన్న ఒక్క బోరే పంట నీటి తడులకు ఆధారం. సాయంత్రం 6 గంటలకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్తును ఆపేసి మరుసటి 6 గంటలకు ఇస్తున్నారు. పగలు కూడా తరచూ కరెంట్ తీసేస్తుండటంతో సాగునీటికి ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో త్రీఫేజ్ కరెంట్ ఇస్తారేమోనన్న ఆశతో పొలం వద్దే పడుకుంటున్నారు. నారాయణపేట జిల్లా మరికల్‌కు చెందిన మహిళా రైతు లక్ష్మి మూడెకరాలు కౌలుకు తీసుకుని వరి వేశారు. సాగుకి ఒక్క బోరు నీరే ఆధారం. మధ్యాహ్నం 3 గంటలకు విద్యుత్తు పోయి మళ్లీ తెల్లవారుజామున వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కో సమయంలో కరెంట్ 12 గంటలకుపైగానే తీస్తుండటంతో వరి సాగు ఎలా చేయాలనే బెంగ పట్టుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సమస్య ఉండదు : గ్రిడ్ నుంచి విద్యుత్తు కొరత ఉండడంతో ప్రస్తుతం పూర్తిస్థాయిలో కరెంట్ ఇవ్వలేకపోతున్నాం. ప్రస్తుతం గ్రిడ్ నుంచి విద్యుత్తు సరఫరా జాతీయస్థాయిలో ఉంటుంది. 2,000 మెగావాట్ల విద్యుత్తు అవసరం. రోజుల్లో తీరుతుంది. ఫిబ్రవరి 1 నుంచి ఎలాంటి సమస్య ఉండదు. ఎప్పటిలాగానే యథావిధిగా 24 గంటల విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తాం.

# ధర తగ్గి.. ఉల్లి రైతు దిగాలు



సదాశివపేట:ఆరుగాలం కష్టపడి పండించిన ఉల్లి పంటకు విపణిలో గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతు న్నారు. సాగుకు పెట్టిన పెట్టుబడులైనా రాక ఆందోళన చెందుతున్నారు. ఉల్లి ధర రోజురోజుకు పడిపోవడమే కారణం. జనవరి మొదటి వారంలో క్వింటాలుకు రూ1900-2050 వరకు ధర పలికింది. ప్రస్తుతం క్వింటాలుకు రూ.1350-1500 మాత్రమే పలుకుతోంది. పది రోజుల వ్యవధిలోనే క్వింటాలకు రూ.550 వరకు తగ్గింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఉల్లి దిగుబడులూ గణనీయంగా తగ్గాయి. సంగారెడ్డి జిల్లాలో రెండు వేలు, వికారాబాద్ జిల్లాలో 3200 ఎకరాల్లో ఉల్లి పంట సాగయింది. ఎరువులు, కూలీల రేట్లు పెరగడంతో ఎకరా సాగుకు రూ.25 వేల వరకు పెట్టుబడి వ్యయమైనట్టు రైతులు చెబుతున్నారు. దిగుబడి సగటున 50 క్వింటాళ్ల వరకు రావాల్సి ఉండగా.. 30-35 క్వింటాళ్లు దాటడం లేదంటున్నారు. కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, కోహిర్, రాయికోడ్, పుల్కల్, మునిపల్లి మండలాలతో పాటు.. వికారాబాద్ జిల్లాలోని మోమిన్‌పేట, మర్పల్లి, వికారాబాద్, బంట్వారం తదితర ప్రాంతాల కర్షకులు సదాశివపేట విపణికి ఉల్లి దిగుబడులు తీసుకొస్తారు. ప్రస్తుతం ధర ఆశాజనకంగా లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదాశివపేటకు జనవరి మొదటి వారంలో రోజుకు వంద క్వింటాళ్ల వరకు వచ్చే ఉల్లిగడ్డ.. ఇప్పుడు 300 నుంచి 500 క్వింటాళ్ల వరకు చేరుతోంది. విపణికి అధిక మొత్తంలో దిగుబడులు రావడమూ ధర తగ్గడానికి కారణమని వ్యాపారులు తెలిపారు. ఇంకా ఎక్కువగా వస్తే మరింత తగ్గే అవకాశం ఉందంటున్నారు. ఉల్లి గడ్డలను నిల్వ చేసే వసతులు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పరిధిలో పెద్దగా లేవు. రైతులు పండించిన ఉల్లినంతా ఒకేసారి అమ్మకానికి తీసుకొస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు సిండికేటుగా మారి ధరలను తగ్గిస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. పది రోజుల వ్యవధిలోనే తగ్గిన ధరలనే ఇందుకు ఉదహరిస్తున్నారు. ప్రజలకు చిల్లరగా రూ.25కు కిలో చొప్పున విక్రయిస్తున్నా.. పండించిన రైతులకు లాభాలు లేవంటున్నారు. ప్రభుత్వం వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయమని ప్రకటించి.. పంటల విక్రయ సమయంలో పట్టించుకోవడం లేదంటున్నారు. ఇతర పంటల మాదిరిగానే మద్దతు ధర అమలు చేస్తేనే ఉల్లి సాగు గిట్టుబాటు అవుతుందని కోరుతున్నారు.

# ధర పెరిగింది.. భారం తప్పనుంది



చేగుంట:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. మధ్యాహ్న భోజనానికి అందించే ధరలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వంట నిర్వాహకులకు భారం తప్పనుంది. కొద్ది నెలలుగా ఏజెన్సీలకు వేతనాలు, బిల్లులు సకాలంలో రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి తోడు పెరిగిన నిత్యావసరాల ధరల నేపథ్యంలో నిర్వహణ భారంగా మారిందని ఆవేదన చెందారు. చాలా ప్రాంతాల్లో ఎవరూ రాకపోవడంతో అక్షయ పాత్రకు అప్పగించారు. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు, సర్పంచులు వారికి ఇబ్బందిలేకుండా చూస్తామని చెప్పడంతో వంట చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 624, ప్రాథమికోన్నత పాఠశాలలు 128, జడ్పీ ఉన్నత పాఠశాలలు 148, తెలంగాణ ఆదర్శ పాఠశాలలు 7 ఉన్నాయి. వీటిలో సుమారు లక్ష వరకు విద్యార్థులు ఉన్నారు. వీటికి సన్నబియ్యాన్ని ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. కూరగాయలు, పప్పు, ఇతర వస్తువులు, కోడిగుడ్లు మాత్రం నిర్వాహకులు కొనుగోలు చేస్తున్నారు. మెనూ ప్రకారం పాఠశాలలు పనిచేసే ఆరు రోజుల్లో సోమ, బుధ, శుక్రవారాల్లో విద్యార్థులకు గుడ్డు ఇవ్వాలి. అలాగే రోజు పప్పు, ఒక కూర తప్పకుండా వండి పెట్టాలి. గుడ్ల ధరలు పెరగటంవల్ల నిర్వాహకులకు భారంగా మారింది. దీంతో జిల్లాలో చాలా పాఠశాలలో వారంలో ఒకటి, రెండు సార్లు మాత్రమే ఇస్తున్నారు. పెంచిన ధరలను 2022 అక్టోబరు 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. దీనివల్ల మధ్యాహ్న భోజనం వండే నిర్వాహకులకు ఉపశమనం లభించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అక్టోబరు, నవంబరు, డిసెంబరుకు సంబంధించిన బిల్లులు పెంపుతో మళ్లీ ఇవ్వాల్సి ఉంటుంది. మూడు నెలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు మొత్తాన్ని గణించి బిల్లులు సమర్పిస్తేనే మొత్తం నిర్వాహకుల ఖాతాల్లో జమచేసే అవకాశం ఉంటుంది.

# ఆర్టీసీకి తగ్గిన ఆదాయం



ఉదయగిరి:ఆర్టీసీ డిపో నుంచి సంక్రాంతి పండగకు నడిపిన ప్రత్యేక బస్సు సర్వీసుల ద్వారా రూ.12,30,687 ఆదాయం వచ్చింది. ఉదయగిరి ప్రాంతం నుంచి పలు రాష్ట్రాలకు వలసలు అధికం. ఉద్యోగం, చదువుల నిమిత్తం కొందరు, ఎక్కువ మంది జీవనోపాధికి వలసెల్లి ఇతర రాష్ట్రాల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రత్యేక బస్సులు నడిపారు. ఉదయగిరి ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు వలసెల్లి జీవనం సాగిస్తున్న వారి కోసం పండగ సమయంలో డిపో నుంచి 16 ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేశారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మార్గాల్లో నడిపారు. మొత్తం 13,758 కిలోమీటర్లు బస్సులు తిప్పి పండగ సమయంలో తీసుకురాగా రూ.4,76,929 ఆదాయం వచ్చింది. అలాగే పండగ ముగిసిన తరువాత తిరిగి వారి ప్రాంతాలకు తీసుకెళ్లేలా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ మార్గాల్లో 25 బస్సు సర్వీసులను నడిపారు. మొత్తం 18,964 కిలోమీటర్లు బస్సులు తిరిగి పండుగకు వచ్చిన వలసవాసులను వారు జీవనోపాధి పొందుతున్న ప్రాంతాలకు తరలించారు.

# కాన్పులకు కొండంత అండ



ఖమ్మం:పురిటి నొప్పులు పునర్జన్మతో సమానమంటారు. కాన్పు సమయంలో అనుకోని ఆపద వస్తుందేమోనన్న భయంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి రూ.వేలకువేలు ధారపోసేవారు. ప్రస్తుతం ప్రసూతి సేవలకు ప్రభుత్వ దవాఖానాలు కొండంత అండగా నిలుస్తున్నాయి. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రభుత్వాస్పత్రితోపాటు ఆరు వైద్య విధాన పరిషత్ దవాఖానాలు, 30 పీహెచ్‌సీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వాస్పత్రితో పాటు ఏడు వైద్యవిధాన పరిషత్ దవాఖానాలు, 29 పీహెచ్‌సీల్లో ప్రసూతి సేవలు అందుతున్నాయి. పీహెచ్‌సీల్లో సాధారణ కాన్పులు మాత్రమే చేస్తున్నారు. శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తే జిల్లా ఆస్పత్రికి తరలిస్తున్నారు. కొన్నేళ్లుగా ప్రైవేటులో కంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాల సంఖ్య ఎక్కువగా నమోదవుతోంది. ఖమ్మం జిల్లాలో 2017 నుంచి 2023 జనవరి 24 వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో 52,090 ప్రసవాలు జరిగాయి. వీటిలో సాధారణం- 21,586 (41.44శాతం), శస్త్రచికిత్సలు- 30,504 (58.56శాతం) ఉన్నాయి. ప్రైవేటు దవాఖానాల్లో 48,924 ప్రసవాలు జరిగాయి. వీటిలో సాధారణం- 8,479 (17.33శాతం), శస్త్రచికిత్సలు- 40,445 (82.67శాతం) ఉన్నాయి. భద్రాద్రిలో 2022లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 10,537, ప్రైవేటులో 4,250 ప్రసవాలు జరిగాయి. ప్రభుత్వ పథకాలు, వైద్యసేవలు మెరుగుపడటం వల్లే సర్కారు దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య ఏటా పెరుగుతోంది. ప్రస్తుతం చాలా ప్రభుత్వాస్పత్రుల్లో పడకలు దొరకని పరిస్థితి నెలకొంది. తొలి మూడు నెలల పాటు వైద్యపరీక్షలు చేయించు కున్న గర్భిణుల బ్యాంకు ఖాతాల్లో రూ.3వేలను సర్కారు జమచేస్తోంది. పోషకాహారం కోసం ఈ డబ్బులను గర్భిణులు వినియోగించుకోవాలి. ధర్మాసుపత్రిలో ఆడబిడ్డ జన్మిస్తే రూ.13 వేలు, మగబిడ్డ అయితే రూ.12 వేలను ప్రభుత్వం అందిస్తోంది. శిశువు పోషణకు అవసరమైన 16 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్లను డిశ్చార్జి రోజు పంపిణీ చేస్తోంది. నా కూతురు రెండో కాన్పు కోసం ఓప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాం. బీపీ ఎక్కువుందని, ఫిట్స్ వస్తాయని చేర్చుకోలేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**